నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
24 జులై 2026

# సమాజ సేవే జర్నలిజం పరమావధి

## టీజేఏ 12వ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన కామారెడ్డి జిల్లా జర్నలిస్టులు

**కామారెడ్డిప్రతినిధి, జూలై 23(నినాదం)**

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డిలో ఎన్ యూ జే (ఐ) అనుబంధంగా వున్న టి జే ఏ జర్నలిస్టులు సేవా కార్యక్రమాలతో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సడక్ సునీల్ ఆధ్వర్యంలో జరిగాయి. ఇ సందర్భంగా కేక్ కటింగ్‌తో వేడుకలను పరిమితం చేయకుండా, విద్యార్థులు, రోగులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. మొదట ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో టీజేఏ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

**సమాజానికి నిజాలను చేరవేయడం పాత్రికేయుల భాధ్యత**

అనంతరం దేవున్ పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు



పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎన్‌యూజే(ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ, జర్నలిజం అనేది కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదని, సమాజానికి నిజాలను చేరవేయడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం జర్నలిస్టుల బాధ్యత అని అన్నారు. విద్యార్థులు నిజాయితీ, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ఎదగాలని, మంచి పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని



సందర్శించిన టీజేఏ సభ్యులు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రోగులను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడమే జర్నలిస్టుల అసలు లక్ష్యమని, వార్తలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని పేర్కొన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవలకు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎన్ యూ జే (ఐ) కార్యవర్గ



సభ్యుడు డి. రాజలింగం, టి జే ఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, టి జే ఏ ప్రతినిధులు శ్రీధర్, సుందర్, శ్రీనివాస్ రావు, గోవర్ధన్, అమృత్ రావు, అరవింద్, మోహన్, నవీన్, మారుతి, సాయులు, రాజేందర్ రావు, ఫర్వేజ్, ఎల్లన్న, నక్క సిద్ధిరాములు, వినోద్, టి. సాయులు, యాదన్న, రేణుకుమార్ తో పాటు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు, పలు విద్యార్థి సంఘాల నేతలు, దేవుని పల్లి జడ్పిహెచ్ ఎస్ పాఠశాల హెచ్ ఎం. గంగా కిషన్, విద్యార్థులు, జిల్లా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్. రవీందర్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారం చల్లి పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దుండగులు

**తిరుమలాయపాలెం జులై 23( నినాదం)**

మండలంలో అర్ధరాత్రి దాటిందంటే చాలు.. వృద్ధ దంపతుల గుండెల్లో వణుకు మొదలవుతోంది. ఒంటరిగా ఉండే వృద్ధులే లక్ష్యంగా, కళ్లలో కారం కొట్టడం, ఎదురుతిరిగితే ప్రాణాలు తీయడమే పనిగా పెట్టుకున్న ఒక ప్రమాదకరమైన దొంగల ముఠా మండలంలో తెగబడుతోంది. మొన్న పిండిప్రోలులో జరిగిన ఘోరకలియం మరువకముందే.. బుధవారం అర్ధరాత్రి బీరోలు గ్రామంలో మరో సంచలన దోపిడీ వెలుగుచూసింది. సినిమా తరహాలో తలపించేలా పక్కా వ్యూహంతో జరిగిన ఈ దాడి మండల ప్రజలను భయాందోళనల్లోకి నెట్టేసింది. పక్కా స్కెచ్.. అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉంటారనుకుని బీరోలు గ్రామానికి చెందిన ఆవుల భద్రయ్య, శకుంతల అనే వృద్ధ దంపతులు తమ ఇంట్లో నిద్రిస్తున్నారు. వీరి దైనందిన జీవితాన్ని, ఇంట్లో ఉండే పరిస్థితులను దొంగలు గత కొన్ని రోజులుగా నిశితంగా గమనించారు. బుధవారం అర్ధరాత్రి సరిగ్గా 12 గంటల సమయం.. ఊరంతా గాఢనిద్రలో ఉంది. ఇదే అదనుగా భావించిన దుండగుడు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగాడు. ఇంటి వెనుక భాగం నుంచి ఎవరికీ అనుమానం రాకుండా చాకచక్యంగా లోపలికి దూరాడు. కళ్లలో కారం.. నిమిషాల్లో దోపిడీవృద్ధ దంపతులు నిద్రిస్తున్న గదిలోకి ప్రవేశించిన దుండగుడు ఒక్కసారిగా వారిపై దాడికి తెగబడ్డాడు. వారు కేకలు వేసే లోపే.. వెంట తెచ్చుకున్న కారాన్ని వారి కళ్లలో చల్లాడు. కళ్ల మంటతో ఆ



వృద్ధ దంపతులు విలవిలలాడిపోతుండగా, శకుంతల మెడలో ఉన్న పావు తక్కువ మూడు తులాల బంగారు పుస్తెలతాడును క్షణాల వ్యవధిలో తెంచుకున్నాడు. వృద్ధులు కోలుకునే లోపే చీకట్లోకి వెళ్లిపోయారు .వరుస ఘటనలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. ప్రజలు ప్రతిఘటిస్తే ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడడం లేదు.పిండిప్రోలు ఘటన మరువకముందే బీరోలులో అదే తరహాలో కారం కొట్టి దోపిడీకి పాల్పడడం చూస్తుంటే.. ఇదంతా ఒకే ముఠా పనిగా అనుమానిస్తున్నారు. ఈ వరుస దొంగతనాలు స్థానిక పోలీసుల నిఘా వైఫల్యానికి అద్దం పడుతున్నాయని, రాత్రి వేళల్లో గస్తీ పెంచకపోతే వృద్ధుల ప్రాణాలకు రక్షణ ఉండదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సంఘటన స్థలాన్ని కూసుమంచి సీఐ సంజీవ్ , ఎస్ ఐ కూచిపూడి జగదీష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినందుకు తెలిపారు.



# ఏటిసీలో సిబ్బంది కొరతపై మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆరా

**కామారెడ్డి ప్రతినిధి జూలై 23(నినాదం)**

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సీ )ని గురువారం సందర్శించి ప్రిన్సిపల్‌తో సంస్థ పనితీరు, ఫ్యాకల్టీ, విద్యార్థుల సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్యాకల్టీ, ఇతర సిబ్బంది కొరత ఉందని ప్రిన్సిపల్ తెలియజేయగా, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు విద్యాసాగర్, కౌన్సిలర్లు, మున్సిపల్ కో –ఆప్షన్ సభ్యుడు వెంకటేశం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ముమ్మరంగా డ్రైనేజి పనులు ప్రారంభం



**ప్రారంభించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ఉప సర్పంచ్ కొమ్మినేని**

**సమస్య త్వరితగతిన పరిష్కారం జరగాలన్నదే ప్రధాన ఉద్దేశ్యం**

**తల్లాడ జూలై 23(నినాదం)**

వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో రోడ్ల వెంట వర్షపు నీరు నిలువ ఉండకుండా ఉండేందుకు తక్షణ చర్యగా కచ్చా డ్రైన్స్ పనులు ప్రారంభించామని సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు.ఈ వర్షాలకు నీటి నిల్వ ఉండటం చేత దోమల ఉనికి ఉధృతం అవుతుందని, తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందుకే తక్షణ కర్తవ్యంగా ఎంజీఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధుల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు. సమస్యను పరిష్కరించే దానిలో త్వరితగతిన ప్రజలకు ఉపయోగం జరిగేలా ఉండేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.ఈ ఐదు సంవత్సరాలలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని దానికోసం ప్రత్యేక కార్యచరణల ద్వారా ముందుకు వెళతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కె.వెంకటేశ్వర్లు,స్థానిక వార్డు మెంబర్లు ఇస్నపల్లి ముత్తయ్య, గొడ్ల డేవిడ్,కొంగల బాబురావు, నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం, మారెళ్ళ దేవేందర్, ఇస్నపల్లి పిచ్చయ్య, ఇస్నపల్లి శ్రీను,గొడ్ల మోసే,ప్రసాద్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

# నేడు విద్యాసంస్థల బంద్

## ఎన్ ఎస్ యు ఐ ఎస్ ఎఫ్ ఐ

**అచ్చంపేట జూలై 23 ( నినాదం)**

కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థి యువకులపై పోలీసులు దాడులపై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో అచ్చంపేట ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ SFI తాలూకా కన్వీనర్ చరన్ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధం సైదుల్ యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ NSUI అచ్చంపేట తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.నీట్ పేపర్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి రాజీనామా చేయాలని ఢిల్లీలో విద్యార్థులు యువతలపై జరిగిన పోలీసుల దాడులపై సమగ్ర విచారణ జరిపించాలని మరియుతక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చెయ్యాలి తక్షణమే నీట్ పేపర్ బాధిత వహిస్తూ అతనిపై కఠిన చర్యలను తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ టి ఏ ను తక్షణమే రద్దు చేసి విద్య కేంద్రీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని వారు కోరారు




నీట్ పేపర్ ను రాష్ట్రాలకే అప్పజెప్పాలని డిమాండ్ చేశారు నీట్ పేపర్ రద్దు కావడం వల్ల చనిపోయిన విద్యార్థులకి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. దాడుల్లో గాయపడిన విద్యార్థులకి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారుప్రశ్నించే హక్కును కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు నిరసన కారులను అరెస్టు చేసి బంధించడం సరికాదన్నారు. విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకునేడు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిస్తున్నామన్నారు ఈ బంద్ కువిద్యార్థి యువజన మేధావులు ప్రవేట్ యజమాన్యం ప్రభుత్వ అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు



# ఇరిగేషన్ రాష్ట్ర చైర్మన్ ఆశీర్వాదం తీసుకున్న వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు

**తల్లాడ, జూలై 23(నినాదం)**

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబును టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు కలిశారు. గురువారం హైదరాబాదులోని ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వైస్ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా ఆయనకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటేశ్వర్లు ఆయనకు పూలబుకే అందించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భం గా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా ఇరిగేషన్ చైర్మన్ విజయబాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు వెల్లడించారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ డ్రైవర్ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ లాంటివాడు

**ఆర్టీసీ గేట్ మీటింగులో అదనపు రీజినల్ మేనేజర్ జగన్**

**డ్రైవింగ్ చేసే క్రమంలో సెల్ ఫోన్లు వాడరాదు**

**మద్యం తాగి బస్సులు నడపరాదన్న ఆర్ ఎమ్ (ఎమ్)**

**నారాయణపేట ప్రతినిధి, జులై 23, (నినాదం):**

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తు న్నటువంటి ప్రయాణికుల ప్రాణాలకు ఆర్టీసీ డ్రైవర్ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ లాంటి వాడని ప్రయాణికుల ప్రాణరక్షణ, ప్రథమ కర్తవ్యం గా ఉండాలని సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చడమే ఆర్టీసీ ఉద్యోగుల అందరి లక్ష్యం అని నారాయణపేట డిపోలో గేట్ మీటింగ్లో రీజినల్ మేనేజర్ జగన్ అన్నారు. డ్రైవర్లు మెకానికులు ఆర్టీసీ బస్సులకు రెండు కళ్ళ లాంటి వారని ఆర్టీసీ సంస్థలో మెకానికుల పాత్ర శాస్త్ర చికిత్స నిపుణుల పాత్ర పోషిస్తుందని




ప్రయాణికుల పట్ల డ్రైవర్లు కండక్టర్లు దురుసుగా ప్రవర్తించకుండా ఆప్యాయంగా ప్రయాణకులను పలకరించాలని ప్రయాణం సమయంలో డ్రైవర్లు చరవాణికి మద్యానికిదూరంగా ఉండాలని మానసికంగా శారీరకంగా దూర దృష్టితో బస్సును డ్రైవర్లు నడపాల్సి ఉంటుందని డ్రైవర్లు మెకానిక్లను ఉద్దేశించి ఆయన అన్నారు. అన్నం పెట్టే ఆర్టీసీ సంస్థని మనపై అపార నమ్మకంతో ప్రయాణించే ప్రయాణికులకు వారి సేవలకు మనం అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామ్మోహన్ డ్రైవర్లు మెకానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి జులై 23 (నినాదం)**

కల్వకుర్తి నియోజకవర్గం లోనీ మార్చాల ,జిల్లెల్ల,యంగంపల్లి, పోతే పల్లి గ్రామాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో మరియు మార్చాల గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)లకు పలు సూచనలు చేశారు. మరో పది రోజుల్లో ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఇతర అభ్యర్థనలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సరిచూసుకోవాలని, అవసరమైతే మార్పులు, చేర్పులు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ లు, తాజా మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు, తాజా మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# డిలిమిటేషన్ తో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 23 (నినాదం) :**

33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్ తో సంబంధం లేకుండా అమలు చేయాలని నాందేవాడలోని ఐద్వా కార్యాలయంలో గురువారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వామపక్ష మహిళా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బెజుగాం సుజాత ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సంధ్యారాణి, పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి సుప్రియ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి స్వరూప రాణిలు మాట్లాడుతూ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ఎలాంటి షరతులు లేకుండా డిలిమిటేషన్ తో ముడిపెట్టకుండా వెంటనే ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో సగభాగం ఉన్నటువంటి మహిళలకు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్యం బలోపేతం అత్యంత అవసరం ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటులో ఆమోదం లభించినప్పటికీ డిలిమిటేషన్ తో ముడిపెట్టి ప్రక్రియ పూర్తి అయిన తర్వాతే అమలు చేస్తామని చెప్పడం మహిళలకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ఇప్పటికే స్థానిక సంస్థలలో మహిళా రిజర్వేషన్ అమలుతో మహిళలు సమర్థవంతమైన నాయకత్వాన్ని నిరూపించుకున్నారని,అదే వేదంగా పార్లమెంట్ శాసనసభలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని వామపక్ష మహిళా సంఘాల డిమాండ్ చేశారు. లేదంటే అమలు జరిపేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోదావరి, అనిత, రజియా, శ్రీదేవి, మాధవి, మాజిత, సంజన, లక్ష్మి , సురేఖ, ఫర్జానా, గీత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ప్రయాణానికి ఆర్టీసీ 'సాఫ్ట్‌వేర్' షాక్

**పాస్‌పై 1/3 రాయితీ.. టిమ్ మిషన్‌లో అదనపు వసూళ్లు**

**ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ సర్వీసుల్లో పెరుగుతున్న భారం... నిబంధనలు సవరించి.. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలని డిమాండ్**

**నారాయణపేట ప్రతినిధి, జులై 23, (నినాదం):**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి నిత్యం గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాల మధ్య తిరిగే జర్నలిస్టులకు తెలంగాణ ఆర్టీసీ ప్రయాణ రాయితీ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీయూడబ్ల్యూజే హెచ్–143 జిల్లా అధ్యక్షుడు కలాల్ ఆనంద్‌కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు వారధి నవీన్‌కుమార్, టెంజు జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్ అన్నారు.జర్నలిస్టులకు కల్పిస్తున్న 1/3 ప్రయాణ రాయితీని అన్ని బస్సు సర్వీసుల్లో సక్రమంగా అమలు చేయాలని –టికెట్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో డిప్యూటీ ఆర్‌ఎం జగన్, డీఎం రాంమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జర్నలిస్టు పాస్‌పై మూడో వంతు (1/3) ప్రయాణ రాయితీ ఉన్నప్పటికీ.. టికెట్ జారీ చేసే సమయంలో ఆ రాయితీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. టిమ్ మిషన్లలో రాయితీకి అనుగుణంగా సాఫ్ట్‌వేర్ సెట్టింగులు లేకపోవడంతో అదనపు చార్జీలు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు.

**పాస్ ఉంది.. రాయితీ ఎక్కడ?**

జర్నలిస్టులకు వర్తించే ప్రయాణ రాయితీని నిబంధ



నల ప్రకారం అమలు చేయాల్సి ఉన్నప్పటికీ.. టికెట్ మిషన్లలో రాయితీ సక్రమంగా ప్రతిబింబించడం లేదని పేర్కొన్నారు. పాస్‌పై ఉన్న రాయితీకి, టిమ్ మిషన్‌లో లెక్కించే చార్జీలకు మధ్య వ్యత్యాసం ఏర్పడటంతో జర్నలిస్టులు అదనపు ప్రయాణ ఖర్చు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**'మిషన్'లో ఎంత చూపిస్తే.. అంతే చెల్లించాలి!**

రాయితీపై జర్నలిస్టులు ప్రశ్నించినప్పుడు టికెట్ మిషన్‌లో సాఫ్ట్‌వేర్ ఎలా ఫీడ్ అయి ఉంటే దాని ప్రకారమే టికెట్ జారీ చేయాల్సి వస్తోందని కండక్టర్లు చెబుతున్నారని తెలిపారు. దీంతో జర్నలిస్టులు, కండక్టర్ల మధ్య తరచూ వాగ్వివాదాలు చోటుచేసు కుంటున్నాయని పేర్కొన్నారు. సమయం ఆదా కోసం ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ తదితర బస్సులను ఆశ్రయించే సందర్భాలు ఎక్కువగా ఉంటాయి. అయితే రాయితీ సక్రమంగా అమలు కాకపోవడంతో ఈ సర్వీసుల్లో అదనపు చార్జీల భారం మరింత పెరుగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రాలు, పట్టణాలు, నగరాలకు నిత్యం ప్రయాణించే విలేకరులకు ప్రతి ట్రిప్‌లో అదనంగా చెల్లించాల్సి వస్తే నెలవారీగా ప్రయాణ ఖర్చులు భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే పరిమిత ఆదాయంతో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇది తీవ్ర ఆర్థిక భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర నాయకులు అనంతరాము, నాయకులు డి.నారాయణ, వినోద్, శ్రీధర్‌రావు, రమేష్‌గౌడ్,రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీరును నిరసిస్తూ బీజేపీ ధర్నా



**భిక్కనూరు, జూలై 23 (నినాదం)**

కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భిక్కనూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ బీజేపీ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ, పార్లమెంట్ సమావేశాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. నీట్ పరీక్ష అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. దేశంలో అశాంతి సృష్టించే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటువంటి చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అత్తెల్లి తిరుమలేష్, రంజిత్ కుమార్, సర్పంచ్ లింగారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు పిట్ల రాజయ్య, యాదగిరి గౌడ్, సుధాకర్ రెడ్డి, రాజేందర్, ఎక్‌నాథ్, నర్సింలు, భాస్కర్, స్వామి, బల్‌లింగం, భూపతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం, తెలంగాణ
24 జులై 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి ఖండించాలి

### కేంద్ర విద్యా శాఖ మంత్రిని వెంటనే భర్త రఫ్ చేయండి

### చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, జులై 23 (నినాదం):** విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఖండించాలని, నీట్ పేపర్ లీకేజీ తో విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని ఇప్పటికైనా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీతో పాటు తదితర నాయకులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తూ ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు గురువారం శ్రీకాంత్ యాదవ్, శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక నాయకులతో కలిసి నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని లేకపోతే ప్రధాని వెంటనే అతన్ని భర్త రఫ్ చేసి నీట్ పేపర్ లీకేజీకి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో యువత అభివృద్ధిలోనూ ముందు వరుసలో ఉందని దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర మరువలేమన్నారు అటువంటి విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాట మాడడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, జమాల్పూర్ నవీన్ కుమార్, బింగి సతీష్ గౌడ్, మాట్ల వినయ్ కుమార్, నాయకులు రజిత గోపాల్, గండి సునీత, బొబ్బిలి మంజుల, భాగ్య, సుగుణ, రేసు లక్ష్మి, సూరమ్మ, రాజు గౌడ్, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, సాయి, కృష్ణ, శ్రీనివాస్, గజ్వేల్ శంకర్, రాజు యాదవ్ ,మాధవరెడ్డి, పద్మారావు, మల్లికార్జున్, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ విషయమై భర్త మందలింపు భార్య అదృశ్యం

### పిఎస్ లో ఫిర్యాదు చేసిన భర్త

**జవహర్ నగర్, జులై 23 (నినాదం):** భార్య ఫోన్లో విపరీతంగా మాట్లాడుతుండగా భర్త మందలించడంతో భార్య అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... జవహర్ నగర్ లోని కోమటి రాజయ్య, కవిత దంపతులు బాలాజీ నగర్ లో నివసిస్తున్నారు. కొంతకాలంగా కవిత(40) విపరీతంగా ఫోన్లో మాట్లాడుతుండగా భర్త రాజయ్య మందలించాడు. కినుకు వహించిన కవిత ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో



నుంచి బయటికి వెళ్లిపోయింది. సాయంత్రం రాజయ్య ఇంటికి రాగా కవిత కనపడలేదు. ఈ మేరకు భార్యకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. కవిత గురించి భర్త రాజయ్య చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


## అర్హుల పేర్లు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి

### నేమూరి శ్రీధర్ గౌడ్



**అల్వాల్, జులై 23( నినాదం):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి శ్రీధర్ గౌడ్ కోరారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం కానాజీ గూడ లో 15 రోజులుగా18బూతుల సర్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని మంచి స్పందన ఉందని నిర్వాహకులు నేమూరి శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఓటు కల్పించే బాధ్యత కార్యకర్తలపై ఉందని బి ఎల్ వో లకు సహకరించి ఓటు నమోదు అయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెమొరీ శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ కల్లేపల్లి సంతోష్, సురేష్, సురేష్ రెడ్డి, మురళిగౌడ్, కన్నా ,ముత్యాలు, శంకర్, అమృత, శ్రీలత, బి ఎల్ వో లు విజయ్ కుమార్, శివకుమార్, ఉషారాణి, జాంగిర్, పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ కి అవగాహన సదస్సు




**మహాదేవపూర్ జులై 23, (నినాదం);** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కి అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో కళాశాలకు హాజరై విద్యతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల పేరు మీద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన అన్నారు. ప్రతి అధ్యాపకుడు 10 మంది విద్యార్థులతో వారి ఇంటి వద్ద ఒక మొక్కను నాటించి వాటి సంరక్షణకు బాధ్యత వహించాలని అధ్యాపకులకు సూచించారు. దీంతో వాతావరణం లోని కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ మొక్కలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. పరిసరాల పచ్చదనం పరిశుభ్రత ఆరోగ్యం మొదలైన విషయాలను వాలంటరీస్ కి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, అధ్యాపకులు ప్రసాద్, అబ్దుల్ ఘని, సమ్మయ్య, సదాశివ్, సదానందం, సంధ్య, శ్వేత, సనత్ కుమార్, కర్ణ ప్రకాష్, మహేందర్, శ్రీనివాస్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యరత్న జాతీయ అవార్డు ఎంపికైన డాక్టర్ హేమరాజ్ సింగ్

దుబ్బాక ప్రభుత్వ ఏరియా
ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ప్రతిష్ఠాత్మక
"వైద్యరత్న నేషనల్ అవార్డు
"వైద్యో నారాయణో హరి" అన్న మాటకు
నిలువెత్తు నిదర్శనం.. డాక్టర్ హేమరాజ్ సింగ్



**దుబ్బాక, జులై 23 (నినాదం):** "వైద్యో నారాయణో హరి" అనే నానుడికి నిజమైన అర్థాన్ని ఆచరణలో చూపిస్తూ ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ప్రతిష్ఠాత్మక లిలి"వైద్యరత్న నేషనల్ అవార్డు -- 2026"లిలికు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని బహుజన సాహిత్య అకాడమీ (దీూా) జాతీయ అవార్డు సెలెక్షన్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. వైద్య రంగంలో విశిష్ట సేవలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అందించిన విశేష కృషి, పేద నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో చూపిన అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ అత్యున్నత జాతీయ పురస్కారానికి డాక్టర్ హేమరాజ్ సింగ్‌ను ఎంపిక చేసినట్లు కమిటీ పేర్కొంది. హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్లు విష్ణు, సిద్దిపేట జిల్లా సెలెక్షన్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్, కుంబాల రవీందర్ ఆధ్వర్యంలో డాక్టర్ హేమరాజ్ సింగ్ పేరును ఖరారు చేశారు. అనంతరం బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, సమాజ సేవ, వైద్య సేవలు, విద్య, సాహిత్యం, సామాజిక చైతన్యం, ప్రజా సంక్షేమం వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రతి సంవత్సరం జాతీయ అవార్డులను ప్రదానం చేస్తున్నామని తెలిపారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే సేవలను గౌరవించడం ద్వారా మరింత మంది సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ప్రోత్సహించడమే అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నెల జూలై 26, 2026న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 19వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా డాక్టర్ హేమరాజ్ సింగ్‌కు లిలి"వైద్యరత్న నేషనల్ అవార్డు -- 2026"లిలిను ఘనంగా ప్రదానం చేయనున్నారు. ఈ సదస్సుకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. డాక్టర్ హేమరాజ్ సింగ్ దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆసుపత్రిలో వైద్య సేవల విస్తరణ, రోగులకు సకాలంలో నాణ్యమైన చికిత్స అందించడం, అత్యవసర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, వైద్యులు సిబ్బందితో సమన్వయం సాధిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేస్తున్నారు. అలాగే ఆసుపత్రిలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదల, పేద నిరుపేద రోగులకు మానవతా దృక్పథంతో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వైద్య వృత్తిని సేవగా భావించి ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ హేమరాజ్ సింగ్‌కు ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు లభించడం దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి, అక్కడి వైద్య సిబ్బందికి, దుబ్బాక ప్రాంత ప్రజలకు గర్వకారణమని పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు, సామాజికవేత్తలు, వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యాసంస్థల బంద్‌కు ఎన్ఎస్యుఐ పిలుపు



**ఆమనగల్లు, జులై 23(నినాదం):** కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలు, విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలను నిరసిస్తూ జులై 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు ఎన్ఎస్యుఐ పిలుపునిచ్చింది. గురువారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి యండి ఫరీద్ మాట్లాడుతూ, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, ఎన్టిఎ వైఫల్యాలకు నిరసనగా ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్టిఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతును అణచివేయాలనే ప్రయత్నాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామన్నారు. రాహుల్ గాంధీపై జరిగిన నిర్బంధ చర్యలు, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, వారి న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజాస్వామ్యవాదులు ఈ రాష్ట్రవ్యాప్త బంద్‌కు మద్దతు తెలపాలని, రాష్ట్ర, జిల్లా, యూనివర్సిటీ, అసెంబ్లీ, కళాశాల యూనిట్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఇతర విద్యార్థి సంఘాలతో సమన్వయం చేసుకొని శాంతియుతంగా, విజయవంతంగా బంద్‌ను నిర్వహించాలని, రాహుల్ గాంధీకి మద్దతుగా, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఈ నిరసన చేపడుతున్నామని, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు మహేష్ సలీం గణేష్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ

# కాంగ్రెస్ శ్రేణుల భారీ రాస్తారోకో



**అమరచింత, జులై 23, (నినాదం):** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ జరిగిన విద్యార్థుల పై పోలీసుల లాఠీచార్జిని అలాగే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రాస్తారోకో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్, డిసిసి కార్యదర్శి తులసి రాజు యాదవ్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, మునిసిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మాట్లాడుతూ బీజేపీ పరిపాలనలో నెలకు ఒక పేపర్ లీకేజీ చేస్తూ 10ఏళ్లలో 150 పరీక్ష పేపర్లు లీక్ చేశారని ఆరోపించారు. దేశ రాజధాని నడిబొడ్డులో విద్యార్థులపై మోడీ చేసిన దమనకాండము తీవ్రంగా ఖండించారు. లీకేజ్ క కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జైశ్రీరామ్ హిందుత్వ ఎజెండాతో యువతను మత్తులో దింపి దేశాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీని అరెస్టు చేస్తే ఉద్యమం ఆగదు అన్నారు ఇకనుండి బిజెపి పట్టణానికై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి, అనిల్ కుమార్ గౌడ్, మనీ వర్ధన్ రెడ్డి, గంగాధర్, గాలి పంపు శ్రీను, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జుబేర్ అహ్మద్, గద్దం శ్రీకాంత్ తో పాటు నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలి



**అమరచింత, జులై 23, (నినాదం):** ప్రస్తుత వానాకాలం సీజన్ లో పసిఫిక్ మహాసముద్రంలో జరిగిన మార్పుల కారణంగా ఉష్ణోగ్రత గాలి దిశ మార్పుల కారణంగా ఆశించిన మేరకు వర్షాలు పడటం లేదని వ్యవసాయ అధికారులు అన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలోని దేవరపల్లి గ్రామంలో రైతులకు ఆరుతడి పంటల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు పప్పు దినుసులు, పెసర, ఆముదం, మినుములు, కంది లాంటి పంటలను పండించాలని కోరారు. ఎక్కువ నీరు తీసుకునే వరి, చెరుకు లాంటి పంటలు వేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిసిసి కార్యదర్శి తులసి రాజు యాదవ్ మాట్లాడుతూ, జూరాల ప్రాజెక్టు వర్షాభావ పరిస్థితుల వల్ల నిండే లేదని తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించిన విధంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సతీష్, ఎంపీడీవో శ్రీరాంరెడ్డి, వార్డు సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పర్వతారోహణ నాకు జీవిత పాఠాలు నేర్పింది

### ఎవరెస్టర్ పడమటి అన్వితా రెడ్డి



**యాదాద్రి భువనగిరి, జులై 23 (నినాదం):** పర్వతారోహణ నాకెన్నో జీవిత పాఠాలను నేర్పిందని పర్వతారోహకురాలు, ఎవరెస్టర్ పడమటి అన్వితా రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని బొల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం వ్యక్తిత్వ వికాసం పై ఆమె అవగాహన కల్పించారు. ఇంటర్ చదివే రోజుల్లోనే భువనగిరిలో రాత్రి స్కూలు ఉందన్న విషయం వార్త దినపత్రికల ద్వారా తెలుసుకొని కోచ్ ను సంప్రదించాను . ఇక్కడ నుంచి అప్పట్లో పూర్ణ ఆనంద్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించాలని వార్త మనసులో గట్టిగా నాటుకున్నదని చిన్ననాటి అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఏ పని చేయాలన్నా పట్టుదల, సాధన, మన మీద మనకు గట్టి నమ్మకం కలిగినప్పుడే ఎవరైనా ఏదైనా సాధించగలమన్నారు. జీవితంలో మనం విజయం సాధించినప్పుడే మనకు సమాజంలో గౌరవం ఉంటుందని అన్నారు. సమయం తిరిగి రానిదని ... కాలంతో పాటు ప్రయాణం చేసినప్పుడే మనకు మంచి ఫలితాలు కనబడతాయి అన్నారు. బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని విద్యార్థులకు హితవు చెప్పారు. పేదరికంలో జన్మించామని మనకు ఏమి రాదని ..మనం ఏమి సాధించలేమనే అపోహ వద్దన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితిని చేరుకోవాలని ఉన్న ఊరికి చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం అన్వితా రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు విజయేందర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయుడు సయ్యద్ అలీ, గోదావరి, మున్ని, రవిచంద్ర రావు, రామకృష్ణ , పుష్ప లత విద్యార్థులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులు సంక్షేమం కోసమే టిడబ్ల్యూజేఎఫ్ ఏర్పాటు

### యూనియన్‌లో చేరిన మేడ్చల్‌కు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు



**జవహర్ నగర్, జులై 23 ( నినాదం):** జర్నలిస్టుల హక్కులు వారి సంక్షేమం కోసమే టీ డబ్ల్యూ జేఎఫ్ ఏర్పాటు అయిందని యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ సర్కిల్ సీనియర్ జర్నలిస్టు కలుకూరి ఎల్లయ్య, కాడిగల శ్రీకాంత్, జవహర్ నగర్ కు చెందిన ఆర్ సి శ్రీకాంత్ తో పాటు పలువురు జర్నలిస్టులు గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) లో చేరారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకురాలు ఎస్ కె సలీమా చేతుల మీదుగా వారికి సభ్యత్వం ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం గురువారం కాప్రా సర్కిల్ ఎస్ రావు నగర్ లో జరిగింది. జర్నలిస్టుల హక్కులు సంక్షేమం పట్ల ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యేందుకే టిడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నామని ఈ సందర్భంగా ఎల్లయ్య తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష్యుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి బనావత్ రవి నాయక్,మేడ్చల్ నియోజకవర్గం కన్వీనర్ అంబాల విష్ణు,జిల్లా నాయకులు సుధాకర్, చిక్కుడు నర్సింహ,అరుణ్ తదితరులు ఉన్నారు.

# బోగస్ ఓట్లు తొలగించండి

### కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**ఆమనగల్లు, జులై 23(నినాదం ):** అమనగల్లు మున్సిపాలిటీలో బోగస్ ఓటర్లను, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి అక్రమంగా ఓటరు జాబితాలో నమోదైన వారి పేర్లను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అమనగల్లు మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం లతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికంగా నివాసం లేని వారు, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి అక్రమంగా నమోదు చేసుకున్న వారి పేర్లను సమగ్రంగా పరిశీలించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి ఈ వినతిపై సానుకూలంగా స్పందించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమగ్ర పరిశీలన నిర్వహించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ అనిత విజయ్,ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, కొండల్ రెడ్డి, అలీమ్, నాజర్, రాష్ట కార్యదర్శి ఫరీద్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**అమరచింత, జులై 23, (నినాదం):** ఉందేకోడ్ గ్రామానికి చెందిన న్యాయవాది మాజీ ఎంపీటీసీ పసుల నీరజ్ పై అదే గ్రామానికి చెందిన కుండల శ్రీనివాసులు ఈనెల14 తేదీన వ్యవసాయ పొలంలో దాడికి పాల్పడ్డాడు. నీరజ్ తన సొంత పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా ఈ పొలం నాదంటూ దాడి చేశాడు. దానిపై స్థానిక పోలీస్ స్టేషన్లో నీరజ్ ఫిర్యాదు చేశారు. ఈ దాడిని నిరసిస్తూ న్యాయవాదులు మూడు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం పోలీసులు కుండల శ్రీనివాసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 24 జులై 2026

# బీజేపీ,కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

**మున్సిపల్ సమావేశంలో రసాభాస**
**కామారెడ్డి మున్సిపల్ సమావేశంలో బీజేపీ కౌన్సిలర్లు నిరసన తెలిపారు**



**కామారెడ్డి రూరల్, జూలై23 (నినాదం) :** కామారెడ్డి మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం గురువారం రసాభాసగా మారింది. ఎజెండాలోని అంశాలపై బీజేపీ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో వాగ్వాదం చోటుచేసుకుంది. అవసరమైన అంశాలను పక్కన పెట్టి అవసరం లేని బిల్లులను ఎజెండాలో చేర్చారని బీజేపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి వార్డుకు రూ. 5 లక్షలు కేటాయించిన నిర్ణయాన్ని మాత్రం వారు స్వాగతించారు. అదే సమయంలో మున్సిపల్ నిధులు దుర్వినియోగం కానివ్వబోమంటూ పోడియం ముందు బైఠాయించి నిరసనకు దిగారు. ఈ క్రమంలో బీజేపీ,కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది. పరిస్థితి అదుపు తప్పడంతో కమిషనర్ సమావేశాన్ని 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. విరామం అనంతరం తిరిగి ప్రారంభమైన సమావేశానికి బీజేపీ కౌన్సిలర్లు హాజరుకాలేదు. దీంతో సాయంత్రం సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు.

**ప్రజా సమస్యలు గాలికి..**

కామారెడ్డి పట్టణ ప్రజల సమస్యలు గాలికి వదిలి బిల్లులు తెచ్చారని బీజేపీ కౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపల్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సమావేశానికి కొన్ని రోజుల ముందు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశామని, అందులో ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్ సమక్షంలో శానిటేషన్, రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీ పనులు తప్ప మరే ఇతర బిల్లుల అంశాలు ఎజెండాలో ఉండకూడదని అందరి సమక్షంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అయితే ఆ నిర్ణయాన్ని పక్కనపెట్టి ప్రజా సమస్యలను గాలికి వదిలి మళ్లీ అన్ని బిల్లులను ఎజెండాలో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సమావేశంలో శానిటేషన్, చెత్త ట్రాక్టర్ల గురించి చర్చించాలని పట్టుబట్టామని చెప్పారు.

**బీజేపీ తీరుపై ఛైర్పర్సన్ ఆగ్రహం.**

తాను ఒక మహిళా ఛైర్పర్సన్ అని కూడా చూడకుండా బీజేపీ కౌన్సిలర్లు పోడియం ముట్టడి చేయడం సరికాదని ఇప్ప ఉమారాణి అన్నారు. సమావేశం అనంతరం కౌన్సిలర్లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి పట్టణాభివృద్ధిని పట్టించుకోకుండా సర్వసభ్య సమావేశంలో దౌర్జన్యానికి దిగడమే బీజేపీ కౌన్సిలర్ల ధ్యేయమని విమర్శించారు. పట్టణ ప్రగతిని ధ్యేయంగా పెట్టుకుని పార్టీలకు అతీతంగా కామారెడ్డిలోని 49 వార్డులకు నిధులు కేటాయిస్తూ 35 అంశాలతో ప్రజానుకూల ఎజెండాను రూపొందించామని తెలిపారు. కానీ ఎజెండా ప్రారంభం కాకముందే బీజేపీ కౌన్సిలర్లు గాలి మాటలు మాట్లాడుతూ ఎజెండా ప్రతులను చించివేసి, మైకులను విసిరేస్తూ తీవ్ర హంగామా సృష్టించారని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేస్తాం అని చెప్పుకునే బీజేపీ నాయకులు ప్రతి సమావేశాన్ని కావాలనే రసాభాస చేస్తూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని ఆరోపించారు.

## రాహుల్ తీరుపై బీజేపీ ధ్వజం..

**రాజ్యాంగ అవమానమే: మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్**



**సుల్తానాబాద్, జూలై 23 (నినాదం):** ప్రధానమంత్రి నివాసాన్ని ముట్టడించేందుకు కాం గ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రయత్నం రాజ్యాం గాన్ని అవమానపరచడమేనని బీజేపీ సుల్తానా బాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ విమ ర్శించారు. గురువారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద పెద్దపల్లి జిల్లా ఎ లిగేడు మండలాధ్యక్షుడు గాదే రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చౌదరి మహేందర్ యాదవ్, కోశాధి కారి కామని రాజేంద్రప్రసాద్, మన్ కి బాత్ కన్వీన ర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్లతో కలిసి ధర్నా నిర్వ హించి, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి విన తిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్లమెంట్‌లో చర్చించా ల్సిన అంశాలనువీధి రాజకీయాలుగామార్చి యు వతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం కాంగ్రెస్ చే స్తోందని ఆరోపించారు. నీట్ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడంతో పా టు దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ ప్రోత్సాహం ఇ స్తోందని విమర్శించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలు బా ధ్యతా రాహిత్యానికి నిదర్శనమని, ఇకపై ప్రధాని పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీజేపీ తీవ్రంగా ప్ర తి స్పంది స్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి శ్రేణులు కొమ్ము తిరుపతి, ఎల్లంకి రాజ న్న, లంక శంకర్, ఏగోవులకు సదయ్య గౌడ్, పసిడ్ల రవీందర్, కొల్లూరి సంతోష్ కుమార్, బండారి లత, మెండే శంకరయ్య, మల్క భాగ్యలక్ష్మి, ఎర్రం సంతో ష్ రెడ్డి, వడ్లకొండ శశివర్ధన్, మేకల రాజయ్య, వీర గోని కిరణ్ గౌడ్, కొత్తూరి సంపత్, గుర్రం రమేష్, చి టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, బుర్ర సతీష్, పొ న్నం శ్రీనివాస్, వలస సాయి కిరణ్ తో పాటు తది తరులు పాల్గొన్నారు.

## ధర్మారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎసిపి



**ధర్మారం జులై 23 (నినాదం) :** వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎసిపి గజ్జి కృష్ణ మరియు సిఐ ప్రవీణ్ కుమార్. సందర్శనలో భాగంగా పోలీస్ సిబ్బంది పనితీరు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ వారి యొక్క విధులను ఏ మేరకు నిర్వహిస్తున్నారు అని విలేజ్ పోలీస్ ఆఫీసర్లు అన్ని గ్రామాలకు లలో జరిగే సంఘటనను ఎప్పటికప్పుడు ఎస్సై కి చేరవేయాలని సూచించారు అలాగే గ్రామాలలో నేర లపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, స్టేషన్ కు వచ్చే బాధితులకు త్వరగా న్యాయం చేకూరి విధంగా ప్రయత్నించాలని ప్రత్యేకంగా గంజాయి సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు పై అధికారులకు సమాచారాన్ని అందించాలని అలాగే మండలంలో 29 గ్రామాల పరిధి లో ఎలాంటి సమస్యల పైన అలర్ట్ గా ఉండాలని మండ లం లో 18 కిలోమీటర్ల మేర హైవే ఉన్నందున ప్రమాదాలు జరగడానికి ఎక్కువ ఆస్కారం ఉందని ప్రజలను ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. పోలీస్ స్టేషన్లో ఈరోజు ఎసిపి ఒక మొక్కను నాటాడు. ఈ కార్యక్రమంలో ఎస్సిపి కృష్ణ తోపాటు సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మరియు ఏఎస్ఐ లు హెడ్ కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.



## కల్వకుర్తిలో ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులకు సన్మానం**






**కల్వకుర్తి జులై 23 (నినాదం) :** కల్వకుర్తిలో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టులు కేవలం వార్తలను అందించే వారే కాకుండా సమాజానికి సేవ చేసే బాధ్యతను కూడా నిర్వర్తించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్టు ప్రహ్లాద్, నాగర్ కర్నూల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు దస్తగిరి, కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శివరాం, శ్యామ్ సుందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించిన అతిథులు, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమం అనంతరం సీనియర్ జర్నలిస్టు ప్రహ్లాద్‌తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా టీజేఏ నాయకులు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు దస్తగిరిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారి జర్నలిజం సేవలను కొనియాడుతూ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమాజానికి బాధ్యతాయుతమైన సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్, బీమా, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘం బలమని, ప్రతి ఒక్కరూ సంఘ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి ప్రాంతానికి చెందిన సీనియర్, యువ జర్నలిస్టులు, టీజేఏ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా టీజేఏ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో టీజేఏ నాయకులు మహమ్మద్ యూసుఫ్ బాబా, ప్రసాద్ గౌడ్, తస్లీమొద్దీన్, చిగుళ్లపల్లీ మధు, యాదగిరి, హాసన్, అశోక్ గౌడ్, బాల్ రాజు, ఆవ గణేష్, హబీబ్, కంతం దామోదర్, పాండు బాల చందర్, బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చందూర్ లో కాంగ్రెస్ నాయకుల ధర్నా



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 23 (నినాదం) :** నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం చందూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కారేగాం సర్పంచ్ డా. రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును హరించే విధంగా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించదగ్గ చర్య అని పేర్కొన్నారు. అలాగే, నీట్ పేపర్ లీకేజ్ ఘటనపై సమగ్ర, పారదర్శక విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రిధర్మేంద్ర ప్రధాన్ ని మంత్రి గా తప్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోత రాజు శ్రీను, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఉమరాణి సంజీవ్, రాంరెడ్డి, సర్పంచ్ శ్రావణి రవి, కృష్ణ, పిఎసిస్ చైర్మన్ ప్యారం అశోక్, ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచ్ దాడికి సాయిలు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గంగారాం, అంబర్ సింగ్, హైమద్ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**ఆర్మూర్ , జూలై 23 ( నినాదం ) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ జాతీయ రహదారిపై బిజెపి మండల పార్టీ ఆధ్వర్యం లో గురువారం రోజున రాస్తా రోకో నిర్వహించి, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరంమోర్తాడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శివానందరెడ్డి మాట్లాడారు. ప్రధాన మంత్రి నివాసం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన చర్యలను, వైఖరిని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ, తృణమల్ కాంగ్రెస్ పార్టీ ,ఆప్ పార్టీ అనే దేశ ద్రోహపార్టీలు కలిసి, ఢిల్లీలోని అన్ని వీధుల్లో అల్లర్లు సృష్టించాలని భావించి రెండు రోజుల క్రితం సీజేపీ అని దేశద్రోహ పార్టీతో కలిసి నీట్ఎగ్జామ్ పేపర్ లీక్ కు బిజెపి పార్టీపై బురద చల్లాలని భావించి, విద్యార్థులను కాకుండా రోహింగ్యాలను, దేశద్రోహులను గుమిగూర్చి, ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర విద్యార్థుల దీక్ష అని దొంగ నాటకమాడి బిజెపి పార్టీ పైన నరేంద్ర మోడీపైన,బురద చల్లి భారతదేశ ఖ్యాతిని, ప్రపంచం లో చిన్న భిన్నం చేయాలని ప్రయత్నించడం జరిగింది అని ఆరోపించారు. దాన్ని తిప్పికొడుతూ అక్కడ ఉన్న వాళ్లంతా విద్యార్థులు కాదని దేశద్రోహులే నని, గుర్తించి వారికి సరైన బుద్ధి చెప్పడం జరిగింది. దీనికి గాను దేశద్రోహి అయిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శివానంద్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్, జిల్లా కార్య దర్శిసంగం అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ఉప అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు జైడి గంగారెడ్డి,కోరం ప్రకాష్, ఉప అధ్యక్షులు నర్సయ్యా సంతోష్, చిన్నరెడ్డి,మోహన్, అశోక్,భోగ దేవేందర్,రమేష్ రెడ్డి,గంగారాం, ప్రతి గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.







## ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వకపోతే సీఎం రాజీనామా చేయాలి

**పర్యటనలకు, పోటీలకు ఉన్న నిధులు విద్యార్థులకు లేవా?**
**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 23 (నినాదం) :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థి పోరు కేక సభ నిర్వహించారు. గురువారం వేలాది మంది విద్యార్థులతో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి పోరాట నినాదాలతో ధర్నా చౌక్ ప్రాంతాలు దద్దరిల్లాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ రాక చదువులకు దూరమవుతున్నారన్నారు. కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశపెడితే నేడు రేవంత్ రెడ్డి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని, అధికారంలోకి వస్తే ఒకేసారి విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 30 నెలలకు కావస్తున్న ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులు చదువులతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఫీజు రీయంబర్స్మెంట్ రాక సర్టిఫికెట్ తీసుకోవడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న బాధలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ముఖ్యమంత్రి తరచూ రాష్ట్రం అప్పుల్లో ఉందంటూ విద్యార్థులకు మాత్రమే బకాయిలు ఇవ్వకుండా అందాల పోటీలకు, ఫుట్ బాల్ పోటీలకు, కేరళ పర్యటనలకు ఢిల్లీ పర్యటనకు ఉన్న నిధులు విద్యార్థులు చదువులకు ఎందుకు లేవని వెంటనే 11 వేల కోట్ల బకాయిలన్నింటినీ ఏకకాలంలో విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఉద్యమాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోతు రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించేలా ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ఇవ్వడం లేదని, ఫీజు రియంబర్స్ మెంట్ రాక విద్యార్థులు పడుతున్న బాధలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఓవైపు విద్యార్థులు మరోవైపు కళాశాలల యాజమాన్యాలు కూడా ఫీజు బకాయిలు రాక కళాశాలల నిర్వహణ చేయలేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఇచ్చిన మాట కట్టుబడి రేవంత్ రెడ్డి స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు సుధాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుబోధ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కైలాష్, అనూష, జిల్లా నాయకులు కుషాల్, కిషోర్, మహిపాల్, నీరజ్, భాను, పవన్, శివ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పట్టణంలో ద్విచక్ర వాహనాల స్పెషల్ డ్రైవ్

**వాహనాల మోడిఫికేషన్ చేసిన బండ్లు స్వాధీనం**
**స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న డి.ఎస్.పి**





**మణుగూరు జూలై 23 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ద్విచక్ర వాహనాల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పోలీసులు గురువారం నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మణుగూరు పట్టణంలోకి వచ్చే అన్ని ద్విచక్ర వాహనాలను పరిశీలించగా, చాలామంది యువకులు వాహనాలను మోడిఫికేషన్ చేసి పట్టణంలో శబ్ద కాలుష్యాన్ని వెదజల్లుతూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించే యువకులను ఆ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ అనేక ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా, వాహనాలు మోడిఫికేషన్ చేసుకొని శబ్ద కాలుష్యాన్ని వెదజల్లుతున్నారని అని అన్నారు. జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ద్విచక్ర వాహనాలను నడిపేవారు వారి తల్లిదండ్రులు తగిన సూచనలు సలహాలు రోడ్డు భద్రత సూచనలు, మరియు ప్రతి బండికి ఇన్సూరెన్స్, బండి డ్రైవ్ చేసే వ్యక్తికి లైసెన్సు కలిగి ఉండాలని లేకపోతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పట్టణంలో పోలీసులు అనేకసార్లు యువకులను వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించిన, యువత ప్రవర్తనలో ద్విచక్రాల వాహనాల డ్రైవింగ్లో ఎటువంటి మార్పు లేకపోవడం పోలీసులు ఈ విషయాన్ని చాలా సీరియస్ గా తీసుకున్నారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో 66 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను, రెండు ట్రాలీలు, రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి, సిఐ నాగబాబు, ఎస్సై రఫూఫ్, నగేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేతన ఖాతా ప్రయోజనాలను

**సద్వినియోగం చేసుకోవాలి**
**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్**




**వనపర్తి ప్రతినిధి, జులై 23 (నినాదం) :** ప్రభుత్వ ఉద్యోగులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేతన ఖాతా ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వినోద్ కుమార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తున్న ప్రత్యేక వేతన ఖాతాలపై అవగాహన కల్పించేందుకు గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ శాలరీ అకౌంట్స్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం వెంకటేశ్వర్లు, ఎస్‌డీసీ తిరుపతయ్యతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూనియన్ బ్యాంక్ అందిస్తున్న ప్రత్యేక వేతన ఖాతాలు, బీమా, రుణాలు తదితర సేవలపై ఉద్యోగులు పూర్తి అవగాహన పెంచుకొని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ డీజీఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో 25-06-2026న కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక శాలరీ ప్యాకేజీలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. యూనియన్ బ్యాంక్ దేశవ్యాప్తంగా విశ్వసనీయ బ్యాంకింగ్ సేవలు అందిస్తోందన్నారు. బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా ఎగ్జిక్యూటివ్, ప్రీమియర్, ఎలైట్ శాలరీ అకౌంట్ విభాగాలను ప్రవేశపెట్టామని, వీటి ద్వారా వ్యక్తిగత ప్రమాద బీమా, టర్మ్ ఇన్సూరెన్స్, ఇతర బీమా సదుపాయాలు, ఆకర్షణీయ రుణ సౌకర్యాలు, ప్రాధాన్య బ్యాంకింగ్ సేవలు వంటి అనేక ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అనంతరం బ్యాంకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు శాలరీ అకౌంట్ల ప్రత్యేకతలు, బీమా రక్షణ, రుణ సదుపాయాలు, ఇతర ప్రయోజనాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎల్ డీ ఎం శివ కుమార్, ఇతర బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 24 జులై 2026


# సంగారెడ్డి పోలీసుల పనితీరు ప్రశంసనీయం

**మల్టీ జోన్ ఐజి షానవాజ్ ఖాసిం, ఐపీఎస్**

**సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం, సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన మల్టీ జోన్ ఐజి**

**కార్యాలయంలోని వివిధ విభాగాలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పనితీరు పరిశీలన**

**పునరుద్ధరించిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన మల్టీ జోన్ ఐజి**

**నేరాలు జరిగిన తర్వాత వాటిని ఛేదించడం కంటే, నేరాలు జరగకుండా నియంత్రించడం అత్యంత ముఖ్యం**






**సంగారెడ్డి బ్యూరో, జులై 23 (నినాదం ):** వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన, మల్టీ జోన్--×× ఐజి షానవాజ్ ఖాసిం, ఐపీఎస్. గారికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్., పూల మొక్కను ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సంగారెడ్డి జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఐజి, జిల్లా ఎస్పీతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పునరుద్ధరించిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించి, కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలిస్తూ వాటి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో నిలపగలమని అన్నారు. నేరాల నివారణకు అధిక నేరాలు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని సీసీ కెమెరాలను జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని సూచించారు. సైబర్ సెల్, ఐటీ సెల్ సిబ్బంది మరింత చురుకుగా విధులు నిర్వహిస్తూ సైబర్ నేర బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీఆర్బీ జిల్లా నేర పరిశోధనకు వెన్నెముక వంటిదని పేర్కొంటూ, ప్రతి రికార్డును సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నేరాలు జరిగిన తర్వాత వాటిని ఛేదించడం కంటే, నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా సీసీటీఎన్ఎస్--2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ డివైస్ వంటి సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకొని, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ప్రతి ఫైల్‌ను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి సమీక్షించాలని ఆదేశించారు. పగలు, రాత్రి బీట్ విధుల్లో భాగంగా అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను పాపిలాన్ డివైస్ ద్వారా తనిఖీ చేసి పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు. వర్షాకాలంలో వరదలు, చెరువులు, కుంటల వద్ద జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, గత సంవత్సరాల్లో జరిగిన సంఘటనలను విశ్లేషించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారెక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులలో తక్షణమే స్పందించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించాలని అన్నారు. మంచి పనితీరును కనబరిచిన సిబ్బందిని అభినందించిన ఐజి, రివార్డ్‌లను ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సబ్ డివిజన్ల వారీగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, అనుమానిత వ్యక్తులను, సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీలకు సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని ఐజి షానవాజ్ ఖాసిం, ఐపీఎస్. ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్., డీటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, డీసీఆర్బీ డీఎస్పీ సురేందర్ రెడ్డి, సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరేందర్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు పాల్గొన్నారు.

# నూతన జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ఏర్పాటు

**అధ్యక్షులుగా వెంకటేశ్వర్ రెడ్డి ఎన్నిక**

**జిల్లాలో రెండుగా చీలిన అసోసియేషన్.. నూతన కమిటీని అభినందించిన రాచాల**



**వనపర్తి ప్రతినిధి, జులై 23 (నినాదం) :** వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నూతన కమిటీని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం కొత్తకోట పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నూతన కమిటీని దాదాపు 80 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కిచ్చన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి (పెబ్బేరు), ప్రధాన కార్యదర్శిగా కల్వ వెంకటస్వామి (ఆత్మకూరు), కోశాధికారిగా మేడపల్లి సంపత్ కుమార్ రెడ్డి (కొత్తకోట), గౌరవ అధ్యక్షులుగా పల్లెర్ల జగదీశ్వర్ కుమార్, అచ్చం పరమేశ్వర్, ముఖ్య సలహాదారులుగా హరినాథ్, రమేష్ శెట్టి, ఉపాధ్యక్షులుగా మనోహర్ రాజు, తెలుగు రాజు, సంబు ప్రసాద్, విశ్వనాథం గంగాధర్, ఇటుకూరి సుధాకర్ శెట్టి, అదనపు కార్యదర్శులుగా గోటిక తేజేశ్వర్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, మండ్ల కిరణ్ కుమార్ రెడ్డిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పాటైన రైస్ మిల్ అసోసియేషన్ కమిటీని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

**రైస్ మిల్లర్ల సంక్షేమానికి కృషి చేస్తా..**

జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వానికి నాణ్యమైన బియ్యం అందించడంలో తమ వంతు పాత్ర పోషిస్తూ ప్రభుత్వానికి చేదోడువాదోడుగా ఉంటామని అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు అరెస్ట్

**రూ.11.55 లక్షల విలువైన 23.100 కేజీల గంజాయి స్వాధీనం**





**కల్లూరు, జులై 23(నినాదం):** కల్లూరు పట్టణ శివారులో అక్రమంగా గంజాయి విక్రయాలు జరుపుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను కల్లూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకుని, వారి వద్ద నుండి రూ. 11,55,000/- విలువైన 23.100 కేజీల ఎండు గంజాయి, ఒక ఆటో రిక్షా, రెండు ద్విచక్ర వాహనాలు, 5 మొబైల్ ఫోన్లు, ఐదు వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఏసీపీ వసుందరా యాదవ్ తెలిపారు. కల్లూరు పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. కల్లూరు శివారు కాశ్మీర శివాలయం ఖాళీ ప్రాంగణంలో ఆటో, బైక్‌లపై కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారని, పోలీసు వాహనాన్ని చూసి వారు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీస్ సిబ్బంది వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారని తెలిపారు. పట్టుబడిన వారి ఆటోలో తనిఖీ చేయగా 12 ప్యాకెట్లలో ఎండు గంజాయిని, వాహనాలను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. అరెస్టయిన నిందితులు మహమ్మద్ అన్వర్, షేక్ ముజాహిద్ పాషా, మహమ్మద్ వజీర్ ఖాన్, దేవరం రాకేష్ రాఖీ, మహమ్మద్ ఆదిల్ పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచనున్నట్లు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రికి మౌలిక సదుపాయల కొరకు 50 లక్షలు మంజూరు**

**ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం**

**మరమ్మత్తుల పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించిన కలెక్టర్**

**జిల్లా జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్**





**గద్వాల బ్యూరో జులై 23( నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డాక్టర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఐసీయూ, ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారికి అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. గద్వాల ఆసుపత్రికి మంజూరైన వివిధ వైద్య, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించగా పొదలు పెరగడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియో గించని పాత మంచాలు, ఇతర వైద్య సామాగ్రిని ఎక్కడపడితే అక్కడ పడే యడం సరికాదని ఇలాంటి స్క్రాప్ ను వేలంపాట నిర్వహించి విక్రయించాలన్నారు. ఎగ్జామినేషన్ ట్రీట్మెంట్ విభాగంలో మానిటర్ యంత్రం పనిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆసుపత్రి కి అవసరమైన నిత్య అవసరాల పరికరాలు, మందులకు కావాల్సిన ప్రాతిపదానాలను అందజేస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆపరేషన్ థియేటర్లో చేయాల్సిన వివిధ పనులపై తగు సూచనలు చేశారు. ఆసుపత్రిలో పలు మరమ్మత్తులు, విద్యుత్, ఇతర పనులకై రూ. 50 లక్షల నిధులను కేటాయించినప్పటికీ సకాలంలో పనులు ప్రారంభించకపోవడంపై సంబంధిత అధికారులపై మండిపడ్డారు. అవసరమైన విద్యుత్, రూఫ్ లైకేజీలు, కిటికులు తలుపులు, వెహికల్ పార్కింగ్ షెడ్ పనులును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి పైన అంతస్తులో ఉన్న 50 మంచాల జనరల్ వార్డుకు వెళ్లేందుకు ఉన్న ర్యాంపుకు పైకప్పును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలనీ గుత్తేదారును ఆదేశించారు. రోగుల సహాయకులు వేచి ఉండేందుకు ఆసుపత్రి ఆవరణలో షెడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. వివిధ పనులకై ఇదివరకు కేటాయించిన నిధులు సరిపోకుంటే అదనపు నిధులను మంజూరు చేస్తామని, ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు లేకుండా రోగులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి పర్యవేక్షకుల చాంబర్ లో కలెక్టర్ వైద్యాధికారులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యులు, ఇతర సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లు, వివిధ రికార్డులను తనిఖీ చేశారు. చాలా రోజులుగా విధులకు హాజరుకాని వైద్యులను సరెండర్ చేయాలన్నారు. ఏజెన్సీ ద్వారా అవుట్సోర్సింగ్ విధానంలో సెక్యూరిటీ, శానిటేషన్ కోసం పెద్ద ఎత్తున సిబ్బందిని నియమించారని, వారి సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పర్యవేక్షకురాలు ఝాన్సీ లక్ష్మికి సూచించారు. నిబంధనల ప్రకారం అదనపు సిబ్బందిని నియమించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో దివ్యాంగుల సదరం శిబిరం నిర్వహణకు నూతనంగా నిర్మించిన భవనాన్ని, రేడియోలజీ, మైత్రి ట్రాన్స్ క్లినిక్, తదితర విభాగాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆసుపత్రి సమీపంలో నిరుపయోగంగా ఉన్న వివిధ వైద్య సిబ్బంది క్వార్టర్స్ ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకుండా వైద్యాధికారులు విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ ప్రభాకర్, వైద్యశాఖ ఏఈ రహీం, వైద్యాధికారులు, తదితరులున్నారు.

**ఉత్తమ సర్పంచ్ గా నేషనల్ అవార్డుకు ఎంపికైన**

# రాం రెడ్డి పల్లి సర్పంచ్ నరసింహ



**మునుగోడు, జులై 23 (నినాదం):** నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండలం, రాం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన. నల్గొండ జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు లపంగి నరసింహ నేషనల్ అవార్డు 2026 సంవత్సరమునకు గాను ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో, లపంగి నరసింహ కు అందజేశారు. ఈ సందర్భంగా. నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన, సాహిత్య, అకాడమీ వాళ్ళు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్ల తెలియజేశారు. ఈ సంవత్సరం జులై 26వ తేదీన తెలంగాణలోని హైదరాబాద్ లో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 19వ నేషనల్ కాన్ఫిరెన్స్ సందర్భంగా , ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. వెస్టర్న్ ఇండియాలోని 5 రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫిడెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు, నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాన్ విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతమ్ తదితరులు ఉన్నారు.

# కామారెడ్డిలో అత్యాధునిక సౌకర్యాలతో ‘వీ నో డెంటల్ క్లినిక్’ ప్రారంభం

**దంత వైద్య నిపుణుడు డా. ప్రణీత్ రామ్**




**కామారెడ్డి రూరల్ జులై 23 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గోదాం రోడ్డులో, స్పర్శ స్కిన్ హాస్పిటల్ ఎదురుగా అత్యాధునిక సౌకర్యాలతో ‘వీ నో డెంటల్ క్లినిక్’ ప్రారంభమైంది. ఈ క్లినిక్‌లో ప్రముఖ దంత వైద్య నిపుణుడు డా. ప్రణీత్ రామ్ సేవలందించనున్నారు. హైదరాబాద్సిద్ధిపేట జిల్లాల్లో దంత వైద్యుడిగా పనిచేసి విశేష అనుభవం పొందిన ఆయన, ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన దంత వైద్య సేవలను కామారెడ్డి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. క్లినిక్‌లో అత్యాధునిక ఇన్‌ట్రా ఓరల్ స్కానర్ సాంకేతికతను ఏర్పాటు చేశారు. ఈ పరికరం ద్వారా నోటి లోపలి భాగాన్ని 360 డిగ్రీల డిజిటల్ స్కానింగ్ చేసి, దంతాలు, చిగుళ్లు మరియు ఇతర నోటి సంబంధిత సమస్యలను అత్యంత ఖచ్చితంగా గుర్తించి, వాటికి తగిన చికిత్సను అందించనున్నట్లు తెలిపారు. దీంతో రోగులకు చికిత్సపై పూర్తి అవగాహనతో పాటు మరింత మెరుగైన ఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ క్లినిక్‌లో రూట్ కెనాల్ చికిత్స, దంతాల శుభ్రపరచడం (స్కేలింగ్), పళ్లు తొలగించడం, కృత్రిమ పళ్లు, క్యాప్స్, బ్రిడ్జ్‌లు, డెంటల్ ఇంప్లాంట్స్, కాస్మెటిక్ డెంటిస్ట్రీతో పాటు అన్ని రకాల దంత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. క్లినిక్ ప్రారంభోత్సవానికి హాజరైన పలువురు వైద్యులు డా. ప్రణీత్ రామ్ ను అభినందిస్తూ, అత్యాధునిక పరికరాలతో కామారెడ్డి ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందించేందుకు ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ క్లినిక్ జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.




# జర్నలిస్టుల హక్కులు సంక్షేమం కోసమే టిడబ్ల్యూజేఎఫ్

**యూనియన్‌లో చేరిన మేడ్చల్ కు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు**



**మల్కాజిగిరి, జులై 23 (నినాదం):** మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ సర్కిల్ సీనియర్ జర్నలిస్టు కల్కూరి ఎల్లయ్య, కాడిగల శ్రీకాంత్, జవహర్ నగర్ కు చెందిన ఆర్ సి శ్రీకాంత్ తో పాటు పలువురు జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) లో చేరారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకురాలు ఎస్ కె సలీమా చేతుల మీదుగా వారికి సభ్యత్వం ఇచ్చి ఆహ్వానించారు. గురువారం కాప్రా సర్కిల్ ఎ ఎస్ రావు నగర్ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు సంక్షేమం పట్ల ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యేందుకే టిడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష్యుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి బనావత్ రవి నాయక్, జిల్లా నాయకులు సుధాకర్, విష్ణు, నర్సింహ అరుణ్, తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆగష్టు 3 వ తేది వరకు ఎన్నికల కమిషన్

**వికారాబాద్, జులై 23(నినాదం):** రోజు వారి లక్ష్యాలను నిర్దేశించుకుని ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ లతో జూమ్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి రోజు ఐదు శాతం చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకొని మూడు రోజులలో 90 శాతం పూర్తి చేయాలనీ అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆగష్టు 3 వ తేది వరకు ఎన్నికల కమిషన్ పొడిగించినందున, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మండల తహసీల్దార్లను ఆదేశించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయడం, అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం, మార్పులు, చేర్పులు, సవరణలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటి ధృవీకరణను సమర్థవంతంగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జూమ్ సమావేశంలో ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, జడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ ఓ స్వర్ణ లత , ఆర్ డి ఓ వాసుచంద్ర, ఎన్నికల విభాగం సుపరింటెన్డెంట్ నేమత్ హాలి , జిల్లా అధికారులు మండల తహసీల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శుక్రవారం । తెలంగాణ
24 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఆగస్టు 3లోపు ఎస్ఐఆర్ ఫారాలు ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**ధర్మపురి జూలై 23(నినాదం ):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో 33వ పోలింగ్ కేంద్రం పరిధిలో గురువారం ఇంటింటా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. బీఎల్‌వోలు పంపిణీ చేసిన దరఖాస్తు ఫారాలను ప్రజలు పూర్తిగా నింపి ఆగస్టు 3లోపు సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఫారాలు నింపడంలో సందేహాలుంటే బీఎల్‌వోలు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫారాల సేకరణ, డిజిటైజేషన్‌ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నివసించని వారు, ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్న వారు తమ ప్రస్తుత వివరాలను తప్పనిసరిగా ఫారాల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. స్పందించని వారి పేర్లు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించి ఓటరు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందన్నారు. అర్హులైన ప్రతి ఓటరు ఆగస్టు 3లోపు ఫారాలు సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం..

## బిజీ కొత్తూరులో 'తొలిముద్దు' కార్యక్రమం

పోషకాహార పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆకిటి సిద్ధార్థ్ రెడ్డి



**అశ్వాపురం, జూలై 23(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తొలిముద్దు' కార్యక్రమాన్ని గురువారం అశ్వాపురం మండలం మొండికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని లిలిబిజీ కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు పోషక విలువలు కలిగిన అల్పాహారాన్ని అందించడం ప్రారంభించారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు పోషకాహార లోపాలను నివారించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు. చిన్నారులతో పాటు గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో లిలివార్డు సభ్యుడు సిద్ధార్థ్ రెడ్డి, ఐకేపీ నాయకురాలు శ్రీలతలిలి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి ప్రతి కుటుంబం పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా సూచించారు.

## నీట్ వ్యవహారంపై విద్యార్థులకు

## ప్రధాని క్షమాపణ చెప్పాలి

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,

రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నాయకులు


జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండి తాజుద్దీన్



**కరీంనగర్, జులై23(నినాదం):** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపు మేరకు, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కరీంనగర్ నగరంలోని 61వ డివిజన్ కాశ్మీర్‌గడ్డలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 61వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీముద్దీన్ అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండి తాజుద్దీన్ మాట్లాడుతూ, నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై నిరసన వ్యక్తం చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోకపోతే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేహాల్ అహ్మద్, సాజిద్ అలీ, లయాక్ ఖాద్రీ, అబ్దుల్ కరీం, మతీన్, అజీం, ఆరిఫ్ ఖాన్, రాజ్‌కుమార్, ఖాదర్ భాయ్, ఎండి అన్వర్, ఆసిఫ్, సజ్జద్, సాజిద్ భాయ్, బదర్ భాయ్, అతర్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## "ఇది కాలం తెచ్చిన కరువు కాదు..

## కాంగ్రెస్ తెచ్చిన కరువు": బొల్లం మల్లయ్య



**కోదాడ,జులై 23(నినాదం):** కోదాడ నియోజకవర్గం నడిగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు అందు తున్న విద్యుత్ సరఫ రాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్‌తో పాటు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని, భూగర్భ జలాలు అడుగంటి పోతుండగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే కాళేశ్వరం–కన్నెపల్లి నుంచి సాగునీరు విడుదల చేసి, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా

# తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి భరోసా కల్పిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా పోలీసింగ్ నిర్వహించాలి.

విజిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ ద్వారా శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలి.

పాత నేరస్తులు, సస్పెక్ట్ వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి ముందస్తు నేర నివారణ చర్యలు చేపట్టాలి.

గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి.

ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి.

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.



**కామారెడ్డి రూరల్,జూలై 23 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర వార్షిక తనిఖీల్లో భాగంగా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు,సీఐ సంతోష్ కుమార్,తాడ్వాయి ఎస్‌హెచ్ఓ నరేష్ ఎస్పీ కి స్వాగతం పలికారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ యూనిఫాం టర్నౌట్‌ను పరిశీలించి, సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణ,క్రమశిక్షణ,ప్రజా సేవలపై సమీక్ష నిర్వహించారు. అధికారులకు ఇచ్చిన సూచనలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉందా లేదా అన్నది స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తదుపరి పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్,లాకప్,బ్యారెక్స్,టెక్నికల్ రూమ్, స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు,సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ భౌగోళిక మ్యాప్, క్రైమ్ హాట్‌స్పాట్స్ తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిపై ఎస్‌హెచ్ఓను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు విధానం, ఆన్‌లైన్ సి.సి.టి. ఆన్.ఎస్ వ్యవస్థ పనితీరు, ఫిర్యాదుదారులను స్వీకరించే విధానం,రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు.ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని,ప్రజలకు వేగవం తమైన,పారదర్శక సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాద పూ ర్వకం గా వ్యవహరించి వారి సమస్యను పూర్తిగా తెలుసుకొని చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రజల్లో పోలీసులపై విశ్వా సం,భద్రత,భ రోసా పెంపొందేలా పనిచేయాలని తెలిపారు.గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వారి సమ స్యలను తెలుసుకొని వెంటనే స్పందిం చాలని, ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ గ్రామస్థా యిలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచిం చారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలని ఆదేశిం చారు. ప్రధాన రహదారులపై ప్రమాద హాట్‌స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,డ్రంక్ అండ్ డ్రైవ్,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ ద్వారా శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దొంగతనా ల నివారణకు ముందస్తు నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, పాత నేరస్తులు,సస్పెక్ట్ వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని,కేసుల డిటెక్షన్‌ను వేగవంతం చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచు కొని సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని,శాం తిభద్ర తల పరిర క్షణ, ట్రాఫిక్ నిర్వహ ణ,గణేష్ మండ పాల వద్ద భద్రత,ని ర్వా ఓహక కమిటీలతో సమన్వయం తదితర అంశాలపై ముందస్తు ఏర్పా ట్లు పూర్తి చేసి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు,సీఐ సంతోష్ కుమార్,తాడ్వాయి ఎస్‌హె చ్ఓ నరేష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ రోజు విద్యార్థికి గంట రిమిడేషన్ నేర్చుకోవటం అలవాటు చేయాలి

విద్యార్థుల లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్



**పాలేరు జూలై 23(నినాదం):** ప్రతీ విద్యార్థి రోజుకు 1 గంట నేర్చుకోవటం అలవాటు చేసుకోవాలని జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్కుమార్ సూచించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమం ను యంఈవో చలపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ మాట్లాడారు.. ఎఫ్ఎల్ఎన్ కోసం రోజుకు తప్పనిసరిగా ఒక గంట రిమీడియేషన్ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు ప్రతీ రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు తప్పకుండా విద్యార్థులకు అలవాటులు నేర్చుకోవాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులకోసం ప్రత్యేక బోధన ద్వారా వారిలో ప్రతిభ చూపే విధంగా లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. మూల్యాంకనం, బోధన, అభ్యాసం, ఫీడ్బ్యాక్, నేర్చుకున్న దానిని నిర్ధారించటం వంటి కార్యక్రమాలకు సమయం కేటాయించాలని సూచించారు. ప్రభుత్వం లక్ష్యం ను నేరవేర్చేందుకు ఉపాధ్యా యులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

నైపుణ్యాభివృద్ధి కార్యక్ర మాలను ప్రతీ రోజు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చల పతిరావు, ఆర్పీఎస్ మాధవ్, 'స్వామి, శ్రీనివా స్, ఉపాధ్యా యులు రమేష్. టి.వెంగళరావు, తొర్తి సురేష్, మారగాని సత్యనారాయణ, రామా రావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు సర్కిల్‌లో విద్యుత్ శాఖ సమీక్ష

డైరెక్టర్ మధుసూదన్ అధ్యక్షతన సమావేశం





**ములుగు ప్రతినిధి, జూలై 23 (నినాదం):** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకుప్రత్యేక చర్యలు చేపట్టాలని టి. మధుసూదన్, డైరెక్టర్ (ఆపరేషన్) అధికారులను ఆదేశించారు.మంగళవారం ములుగు సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ స్థాయి సమీక్ష సమావేశం ఆయనఅధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంకేతిక మరియు వాణిజ్య నష్టాలను తగ్గించేదిశగా సమర్థవంతమైన చర్యలు అమలు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్నవ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు త్వరితగతిన లైన్ల నిర్మాణం పూర్తి చేసివిద్యుత్ సరఫరా కల్పించాలని ఆదేశించారు.రానున్న విద్యుత్ లోడ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత నూతనఉపకేంద్రాలు, 33 కేవీ మరియు 11 కేవీ లైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేసినిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యుత్ అంతరాయాలను తగ్గించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంప్రతి అధికారి ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కె. రాజ్ చౌహాన్, చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్), బి. బిక్షపతి సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్నా రాజు డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్ ఉఆపరేషన్) ములుగు, ఎన్. సదానందం డివిజనల్ ఇంజనీర్ (ఎం ఆర్ టి మరియుకాన్స్టిట్యూషన్) భూపాలపల్లి, జె. పురుషోత్తం డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) ఏటూరునాగారం, సంతోష్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ములుగు, అలాగే అసిస్టెంట్డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ధైర్య సహసీ, వీరుడు చంద్రశేఖర్ ఆజాద్

పాగర్తి సుధాకర్



**పాలేరు జూలై 23( నినాదం):** భా రతీయ జనతా పార్టీ యువమోర్చా నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయో ధుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి సందర్భంగా పైనంపల్లి గ్రామం లో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివ్వాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తనదైన శైలిలో విప్లవాత్మక పోరాటం సాగించిన మహోన్నత వీరుడు చంద్రశేఖర్ ఆజాద్,ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా, ఆ అమరవీరుని జ యంతి జరుపుకోవడం అదృష్టం అన్నారు.గాంధీ జీనిరాక రణోద్యమాన్ని ఉపసంహరిం చుకున్న తర్వాత, ఆజాద్ విప్లవ మార్గాన్ని ఎంచుకు న్నారని,లాలా లజపతి రాయ్ మర ణానికి కారణమైన బ్రిటిష్ అధికారి సాండర్స్ ను వధించడంలో భగత్ సింగ్, రాజ్‌గురులకు అండగా నిలి చారని,"సజీవంగా దొరకను" అంతి మ బలిదానం ఆజాద్ ఒక ప్రతిజ్ఞ చేశారని "నేను ఎప్పటికీ బ్రిటిష్ వారికి సజీవంగా చిక్కను... స్వేచ్ఛగా బతికాను, స్వేచ్ఛగానే మరణిస్తానని అన్నారని వారి చరిత్ర చెపుతుం దని,అలహాబాద్‌లోని ఆల్ఫ్రెడ్ పార్క్ లో (ప్రస్తుతం చంద్రశేఖర్ ఆజాద్ పార్క్) తన సహచరుడితో మాట్లాడు తుండగా, ఒక ద్రోహి ఇచ్చిన సమాచా రంతో బ్రిటిష్ పోలీసులు ఆయనను చుట్టుము ట్టారని ఒక్కడిగానే తుపా కీతో బ్రిటిష్ పోలీసులను ఎదుర్కొని సుదీర్ఘంగా పోరాడి చివరకు తన వద్ద ఒకే ఒక్క బుల్లెట్ మిగిలి ఉన్నప్పుడు, బ్రిటిష్ వారి చేతిలో చావకూడదనే నిశ్చయంతో తనను తాను కాల్చు కుని మాతృభూమి ఒడిలో అమరుడ య్యారని," దుష్మన్ కి గోలియోం కా హమ్ సామ్నా కరేంగే, ఆజాద్ హీ రహే హై, ఆజాద్ హీ రహేంగే!" అని అన్నారని అన్నారు,భారత స్వాతం త్ర్య సమరంలో చెరగని ముద్ర వేసిన ఈ మహనీయుడి త్యాగాన్ని, దేశభక్తిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల నాయకులు సూరె పల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహి నూద్దీన్, కొండా హర్షవర్ధన్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి జెల్లా సురేష్,కొ దమగుండ్ల స్వామి దాస్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల సాగుపై

## రైతులు దృష్టి సారించాలి

కట్టుకాచారం క్లస్టర్ అధికారి బి. శిరీష



**పాలేరు జూలై 23(నినాదం):** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కట్టుకాసారం క్లస్టర్ అధికారి బి. శిరీష సూచించారు. గురువారం నేలకొండపల్లి మండలంలోని కట్టుకాసారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సైదయ్య అధ్యక్షతన వర్షాభావ పరిస్థితులు,ప్రత్యమ్నాయ పంటలు అనే అంశంపై గ్రామ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు వరి, మొక్కజొన్న, మిరప వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బదులుగా కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, సజ్జలు, వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించవచ్చని తెలిపారు. రైతులు వరి సాగు చేసి నష్టపోవద్దన్నారు.

## కేజీబీవీలు ఆదర్శ పాఠశాలలుగా మారాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**భీమదేవరపల్లి, జూలై 23(నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, పరిశుభ్రతను పరిశీలించి, విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి విద్య, వసతి, ఆహారం, మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, కేజీబీవీ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. విద్యార్థినుల సంక్షేమం, పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ రాజేష్, ఎంఈవో సునీతారాణి, ఎంపీడీవో వీరేశం, కేజీబీవీ ప్రత్యేకాధి కారి జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు జూలై 28 వరకు అవకాశం



**కోదాడ,జూలై 23(నినా దం):** తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగ తి, ఇంటర్మీడియట్ ప్రవేశా లకు జూలై 28 వరకు దర ఖాస్తు చేసుకోవచ్చని కోదా డ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సెంటర్ కోఆర్డినేటర్ ఎండి సలీం షరీఫ్ తెలిపారు. 14 సంవ త్సరాలు నిండిన అభ్యర్థు లు అవసరమైన ధ్రువపత్రాలతో కోదాడ సెంట ర్‌లో ప్రవేశాలు పొందాల ని సూచించారు. పూర్తి వివరాలకు 99124 51123 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కోదాడ పశువైద్యశాల సేవలు అభినందనీయం: డా. బార్భుద్దే



**కోదాడ,జులై 23(నినాదం):** కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించిన జాతీయ మాం సం పరిశోధనా కేంద్రం డైరెక్టర్ డా. బి. బార్భుద్దే, రైతులకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, పశు ఔషధ బ్యాంకు పనితీరును అభినందిం చారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఈ సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రశంసించారు. పశుగ్రాస బ్యాంకు ఏర్పాటుకు అవసరమైన సహకారం అంది స్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, పశువైద్యులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులపై సీసీఎస్ పోలీసుల దాడులు

రూ.1.96 లక్షల విలువైన పొగాకు ఉత్పత్తులు స్వాధీనం.. ఒకరి అరెస్ట్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 23 (నినాదం):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ నిల్వలు, విక్రయాలపై సీసీఎస్ పోలీసులు దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని చాముండా జనరల్ స్టోర్స్, దుర్గా జనరల్ స్టోర్స్, పవన కృష్ణ కిరాణం దుకాణాల్లో సీసీఎస్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో అంబర్, ఆర్ఆర్, అనార్, జేకే, మీరాజ్ తదితర నిషేధిత పొగాకు ఉత్పత్తులను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో మొత్తం రూ. 1,96,430 విలువైన గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి చాముండా జనరల్ స్టోర్స్ నిర్వాహకుడు ఛత్రారం సతీష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

## ఎల్ నినో ప్రభావంపై సమీక్షా సమావేశం



**ఆమనగల్లు, జులై 23(నినాదం ):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎల్ నినో ప్రభావం, గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫార్మ్ పాండ్లు, సోక్ పిట్స్ నిర్మాణం, తక్కువ నీటితో సాగు చేసే పంటల ప్రోత్సాహంపై చర్చించారు. మిషన్ భగీరథ, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



## వర్షాభావ పరిస్థితుల్లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

మండల వ్యవసాయ అధికారి బొల్లపెల్లి శ్రీజ



**మల్హర్ జూలై 23 (నినాదం):** ఎల్‌నినో ప్రభావంతో ఈ వానాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మల్హర్ రావు మండల వ్యవసాయ అధికారి బొల్లపెల్లి శ్రీజ సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో వరి, మొక్కజొన్న, పత్తి, ఎండుమిర్చి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును తగ్గించి, తక్కువ నీటితో మంచి దిగుబడులు ఇచ్చే పప్పుధాన్యాలు (కంది, పెసర, మినుము), నూనెగింజల పంటలు (వేరుశనగ, నువ్వులు, ఆముదం), చిరుధాన్యాలు (జొన్నలు, సజ్జలు, రాగులు) వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. రైతులు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ పనులు చేపట్టాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే సాగు వ్యయం తగ్గడంతో పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల సలహాలు తీసుకుని పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా వర్షాభావం వల్ల కలిగే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఏఈవో అనూష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పనికి కూలి అందక ఉపాధి హామీ కూలీల అవస్థలు



**కోదాడ, జూలై 23(నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు రెండు వారాలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామంలో పలు గ్రూపులకు చెందిన కార్మికులు పనులు పూర్తి చేసినప్పటికీ కూలి డబ్బులు వారి ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలిపైనే ఆధారపడే కుటుంబాలకు నిత్యావసర ఖర్చులు, పిల్లల చదువులు, అప్పుల భారం మోయడం కష్టంగా మారిందని వాపోతున్నారు. ఖానాపురంతో పాటు మండలంలోని మరి కొన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బకాయి వేతనాలను విడుదల చేసి కూలీలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ఢిల్లీ ఘటనపై వెల్లువెత్తిన నిరసనలు



**వికారాబాద్, జూలై 23(నినాదం ):** నీట్ పేపర్ లీకేజీ, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జి, రాహుల్ గాంధీల అరెస్టులకు వ్యతిరేకంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గురువారం నిరసనలు వెల్లువెత్తాయి. పట్టణంలోని చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, యుజన నాయకులు, ఆయా మండలలాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ఢిల్లీ ఘటనను తీవ్రంగా ఖండించారు. నీట్ పరీక్ష అనేది కఠినమైనదని తల్లిదండ్రులు ఎంతో ఖర్చుభరించి విద్యార్థులు కంటిమీద కునుకు లేకుండా కష్టపడి ప్రిపేర్ అయితే కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో పేపర్ లీక్ అయిందని విద్యార్థుల శ్రమ గంగలో పోసిన పన్నీరైయిందని అందుకే కేంద్రప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు విచక్షణ రహితంగా లాఠి చార్జ్ చేయడం అప్రజాస్వామికమని పలువురు మండిపడ్డారు. కోట్ల మంది విద్యార్థులు భవిష్యత్తును కోల్పోయారని ఢిల్లీలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై హింసాత్మకంగా లాఠీ చార్జి చేయడం అన్యాయమని అన్నారు. విద్యార్థులకు క్షమాపణలు చెప్పడంతో పాటుగా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుండి జీడిమెట్ల ఇండస్ట్రియల్ ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలి

జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న మల్లారెడ్డి, శేఖర్ యాదవ్





**కుత్బుల్లాపూర్, జులై 23 (నినాదం):** దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుండి జీడిమెట్ల ఇండస్ట్రియల్ ప్రధాన రహదారి భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిందని గత నెలలో శేఖర్ యాదవ్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ భారీ గుంతలతో ఇబ్బందికరంగా మారిన రహదారిని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలంటూ వెంటనే స్పందించి జోనల్ కమిషనర్ కు లేఖ వ్రాశారు. ఆ లేఖను గురువారం జెకె శేఖర్ యాదవ్ జిల్లా అధ్యక్షులు ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కు అందజేశారు. దూలపల్లి ఎన్టీఆర్ స్టాచ్ నుండి జీడిమెట్లకు వెళ్లే రహదారి సెకండ్ గేట్ వరకు నిత్యం వందలాది భారీ వాహనాలతో పాటు కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. రోడ్డు పూర్తిగా ధ్వసమైందున ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారు. దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుండి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే ప్రధాన రహదారిని శాశ్వత ప్రాతిపదికన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు వేయాలని, దూలపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందిజేశారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కంపెనీలనుండి లక్షల రూపాయలు పన్నులు వసూలుచేసి కంపెనీలకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించకపోవడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అవసరమైన రోడ్లను అభివృద్ధి చేస్తూ కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఇచ్చిన రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ఉత్తరంపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే జీడిమెట్ల పారిశ్రామిక వాడ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని మన హామీ ఇచ్చినట్లు జెకే శేఖర్ యాదవ్ ఇచ్చిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఇంచార్జ్ నందనం దివాకర్, నటరాజ్, శివాజీ రాజా, బావిగడ్డ రవి, డివిజన్ అధ్యక్షులు కేశవ్ యాదవ్, మణికంఠ పాల్గొన్నారు.



## ఘనంగా పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**వికారాబాద్, జూలై 23(నినాదం ):** జిల్లా పరిధిలోని కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా మైపాల్ రెడ్డి తో పాటు నూతన పాలకవర్గం గురువారం ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్ ) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మైపాల్ రెడ్డి కి పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాలయ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పాంబండ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ మైపాల్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మికత మనిషికి మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, పాల్గొన్నారు.

# ఇంటింటికీ మొక్కలు.. పచ్చదనం పెంపే లక్ష్యం

దస్తగిరిపల్లిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం



**నల్లబెల్లి, జూలై 23 (నినాదం):** పర్యావరణ పరిరక్షణతో పాటు అటవీ విస్తీర్ణాన్ని పెంచి వర్షపాతాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో నల్లబెల్లి మండలంలోని దస్తగిరిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్నినిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వివిధ రకాల మొక్కలను అందజేస్తూ వాటిని నాటి సంరక్షించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ పులి రమేష్ మాట్లాడుతూ, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలంటే ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అటవీ విస్తీర్ణం పెరిగితేనే వర్షాలు సకాలంలో కురిసి భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతాంగానికి, ప్రజల ఆరోగ్యానికి, భావితరాల భవిష్యత్తుకు పచ్చదనం ఎంతో అవసరమని తెలిపారు .గ్రామపంచాయతీ కార్యదర్శి గుల్లపెల్లి శ్రావణ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడు తున్న హరితహారం లక్ష్యాలకు అనుగుణంగా గ్రామంలో విస్తృతంగా మొక్కల పంపిణీ చేపట్టామని చెప్పారు. ప్రజలందరూ మొక్కలను సంరక్షించి గ్రామాన్ని ఆదర్శ పచ్చని గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంధ్య రఘుపతి, వార్డు సభ్యులు, గ్రామస్తులు రాజు, దేవేందర్, ఓదెలు, కర్ణాకర్, అమరావతి, శిరీష, మస్తాన్ బి తదితరులు పాల్గొని ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని గ్రామస్థులకు తెలియజేస్తూ మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

### ఆషాఢ మాస బోనాల నిర్వహణపై

# కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి



**రాజేంద్రనగర్, జూన్ 23 (నినాదం)**
:రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 121, 122, 123 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు గురువారం డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక పోచమ్మ తల్లి దేవాలయాలలో రాబోయే ఆషాఢ మాస బోనాల పండుగను భక్తులు అత్యంత వైభవంగా, ఉత్సాహంగా జరుపుకోవడానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లోని పోచమ్మ తల్లి ఆలయాల వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, రవాణా అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశామన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ... బోనాల పండుగను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం తరఫున అన్ని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూల పల్లి కృషాంఢ్డి 123 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. 121, 122, 123 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాచుపల్లి డివిజన్ క్రాంతి నగర్ కాలనీలో రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపాలిటీ బాచుపల్లి డివిజన్, క్రాంతి నగర్ కాలనీలో సీఎంపీ నిధులతో మంజూరైన రూ. 2 కోట్ల విలువైన రోడ్లు, పార్క్ అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ వీరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, మురళి, నర్సింగరావు, కాలనీ సభ్యులు బుగ్గ రెడ్డి, రాజసుర, నవీన్, వంశీ, శ్రీధర్, హరి, కృష్ణ, రఘు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు: వైభవంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నూతన కార్యాలయ ప్రారంభోత్సవం



రాజేంద్రనగర్, జులై 23 (నినాదం): స్వాతంత్ర్య సమరయోధుడు, 'లోకమాన్య' స్వర్గీయ బాలగంగాధర్ తిలక్ 170వ జయంతిని పురస్కరించుకుని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నూతన కార్యాలయాన్ని గురువారం అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి హాజరై నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పడి 47 సంవత్సరాలు పూర్తయిందని గుర్తుచేశారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలందరినీ ఏకం చేసేందుకు బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన సామూహిక గణేష్ ఉత్సవాల స్ఫూర్తితోనే, భాగ్యనగర్‌లో ప్రతి ఏటా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ ఆనవాయితీ ప్రకారమే ప్రతి సంవత్సరం జూలై 23న తిలక్‌జయంతి నాడు ఉత్సవ సమితి కార్యాలయాన్ని ప్రారంభించి, వినాయక చవితి నుంచి అనంత చతుర్దశి నిమజ్జనం వరకు వివిధ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వై. శ్రీధర్, ఉత్సవ సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ కార్యక్రమానికి బయలుదేరిన కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు



**అమరచింత, జూలై 23, (నినాదం):** హైదరాబాద్ లో జరిగే ఓరియంటేషన్ కార్యక్రమానికి అమరచింత మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు గురువారం అమరచింత నుండి హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు. హైదరాబాదుకు తరలి వెళ్లిన వారిలో అమరచింత మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు తిరుమలేష్, డిసి మాధవి, వేద విష్ణువర్ధన్, ఊషన్న, అజయ్, షాజహాన్ బేగం, ఎస్ మార్తమ్మ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉద్యమకారుడికి పరామర్శ

**అల్వాల్, జూలై 23 (నినాదం):** అల్వాల్ లో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు సత్యనారాయణను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులఫోరం మల్కాజ్గిరి నియోజకవర్గం అధ్యక్షులు పుట్నాలకృష్ణ, మంద శోభన్ బాబు, డోలి సుదీర్, అనంతల సంతోష్, పరామర్శించి ఆయనఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



శుక్రవారం, తెలంగాణ
24 జూలై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రతిభకు ప్రోత్సాహం.. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



**కోదాడ,జూలై 23(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు కోదాడలో కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు అందజేశారు. దుర్గాపురం వై జంక్షన్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ వంగవీటి రామారావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. సమాజంలోని అట్టడుగు వర్గాల విద్యార్థులకు కాకతీయ సేవాసమితి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీపై బిక్కనూరులో కాంగ్రెస్ నిరసన



**భిక్కనూరు, జూలై 23 (నినాదం):** నీట్ పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ బిక్కనూరు మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ, రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆరోపిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం. చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, బిక్కనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భీమ్ రెడ్డి, సర్పంచ్ బల్యాల రేఖ, సొసైటీ ఛైర్మన్ భూమయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్ లింబాద్రి, జిల్లా కార్యదర్శి రాజబాబు గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జీవన్, యువజన కాంగ్రెస్ స్పోక్ పర్సన్ ప్రదీప్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నాల శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలనే లక్ష్యం:
## దమ్మపేట తహసీల్దార్ మద్దినేని మురళి

### మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి నిరోధక పోస్టర్ ఆవిష్కరణ
### మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు.. ప్రజలకు తహసీల్దార్ పిలుపు



**దమ్మపేట,జూలై 23 (నినా దం)** :ప్రభుత్వ కార్యాల యాల్లో పార దర్శకత, జవా బుదారీతనంతో కూడిన అవినీతి రహిత పాలన అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని దమ్మపేట నూతన తహసీల్దార్, గ్రూప్–1 అధికారి మద్దినేని మురళి స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల రెవెన్యూ కార్యాల యంలో గురువారం ఆయన ప్రత్యేకంగా రూపొందించిన 'అవి నీతి నిరోధక అవగా హన పోస్టర్' ను ఆవిష్కరించారు. అనంతరం ఆ పోస్టర్‌ను ప్రజలందరికీ కనిపించేలా కార్యాలయం వెలుపలి ప్రధాన గోడపై ఏర్పాటు చేశారు.

**మధ్యవర్తులను ఆశ్రయించవద్దు..**

ఈ సందర్భంగా తహసీల్దార్ మద్దినేని మురళి మాట్లాడుతూ.. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలు తమ ప్రభుత్వ సేవలను పొందేందుకు ఎలాంటి మధ్యవర్తులను, బ్రోకర్లను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ఏ పని కోసమైనా నేరుగా కార్యాలయంలోని సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. ఆఫీసులో ఎవరైనా లంచం డిమాండ్ చేసినా లేదా అవినీతికి పాల్పడినా ఏమాత్రం సహించబోమని, అలాంటి వారిపై వెంటనే ఉన్నతాధికారులకు లేదా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నిజాయితీతో కూడిన పరిపాలన అందించడానికి ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కట్టుబడి ఉండాలని ఆయన ఆదేశించారు. సమాజం నుండి అవినీతిని పూర్తిగా నిర్మూలించడం కేవలం ప్రభుత్వ యంత్రాంగం వల్లనే సాధ్యం కాదని, ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి కావాల్సిన సామాజిక బాధ్యత ఉందని తహసీల్దార్ పేర్కొన్నారు. ప్రజల్లో అవినీతి నిరోధక చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించడంతో పాటు, పారదర్శకమైన సేవలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన పోస్టర్‌ను కార్యాలయం వద్ద ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పలువురు కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన
## 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

### కిరాణా వ్యాపారి అరెస్ట్.. చిట్యాల పోలీసులకు అప్పగింత

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 23 (నినాదం):** ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పేద ప్రజలకు అందాల్సినబియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసిన వ్యక్తిని భూపాలపల్లి జిల్లా సీసీఎస్‌పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్‌ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు దాడి నిర్వహించారు. ఈసందర్భంగా చిట్యాల మండలం ముసినిపర్తి గ్రామానికి చెందిన కిరాణా వ్యాపారిగౌరిశెట్టి సత్యనారాయణ (48), తండ్రి వైకుంఠం, వద్ద అక్రమంగా నిల్వ చేసినసుమారు 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. అనంతరం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరిచట్టపరమైన చర్యల నిమిత్తం చిట్యాల పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం, విక్రయించడంవంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లాపోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారంఅందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# నీట్ అంశాన్ని రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం

### బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు

### పార్లమెంట్, పోలీసులపై హింసను ఖండించిన బీజేపీ నేత, ప్రజాస్వామ్యబద్ధమైన చర్చలకు ప్రభుత్వం సిద్ధమని వ్యాఖ్య

### బీజేపీ అధికార ప్రతినిధి,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్, జూలై 23(నినాదం):** నీట్ పరీక్ష అంశాన్ని సాకుగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆరోపించారు. గురువారం రోజున కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగిన నిరసనల పేరుతో పార్లమెంట్, పోలీసులపై జరిగిన హింసాత్మక ఘటనలను తీవ్రంగా ఖండించారు. నీట్ పరీక్షలు ఇప్పటికే పూర్తై, ఫలితాలు కూడా ప్రకటించిన తర్వాత విద్యార్థులు ప్రవేశాల ప్రక్రియలో ఉండగా, కొందరు విద్యార్థుల ముసుగులో హింసకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. 118 మంది పోలీసులపై దాడులు జరగడం, పోలీసు వాహనాల ధ్వంసం ప్రజాస్వామ్య నిరసన కాదని పేర్కొన్నారు. నిరసనకారుల వద్ద ఆయుధాలు, మిరియాల పొడి, రాళ్లు ఎలా చేరాయో దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం ఆందోళనలను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. విదేశీ శక్తుల ప్రోత్సాహంతో దేశంలో అస్థిరత సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా అవినీతి మచ్చలేని పాలన కొనసాగుతోందని, దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రల్లో భాగంగానే ఇలాంటి ఆందోళనలు జరుగుతున్నాయని ఆరోపించారు. నీట్ వ్యవహారంలో ఒక్క విద్యార్థికీ నష్టం జరగకుండా కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించి, నిందితులను అరెస్టు చేసి చర్యలు తీసుకుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అనేక పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగినప్పటికీ, అప్పట్లో ఏ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యోగాల క్యాలెండర్ అమలు, ఉద్యోగాల భర్తీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీల అమలు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, అయితే హింసాత్మక చర్యలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలను ప్రజలు అప్రమత్తంగా గమనించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు గాజ రామ–శివరాం, ఎన్నం లక్ష్మి–ప్రకాశ్, భూపతి రవీందర్, మాసం గణేష్, పొన్నం లక్ష్మి–మొండయ్య గౌడ్, కొలిపాక రమ–శ్రీనివాస్, దేవసాని సరస్వతి–సత్యనారాయణ, కర్రె పద్మ–అనిల్, మేకల వెంకటేష్, వంగల పవన్, కొంపెల్లి శ్వేత–రామణ్, కె. చంద్ర, సహనియామక సభ్యులు కన్నకృష్ణ, బల్వీర్‌సింగ్, మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, బీజేపీ మీడియా ఇన్‌చార్జి లోకేష్, మాజీ ఎంపీటీసీ శివతో పాటు పార్టీ నాయకులు శ్రీకాంత్ నాయక్, బండి ప్రశాంత్, వెంకట్ రెడ్డి, పండుగ నాగరాజు, భాస్కర్, రాజ్ ప్రభాకర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని అస్థిర పాలు చేస్తున్న కాంగ్రెస్...

### బాల్కొండ బిజెపి మండల అధ్యక్షులు వెల్లడి...



**ఆర్మూర్ , జూలై 23 ( నినాదం) :** ప్రపంచ దేశాల్లో భారత దేశం పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తుంటే, అభివృద్ధి ఓర్వలేక విద్యార్థుల ఉద్యమాల పేరుతో,'అక్రోచ్' పురుగుల పార్టీ ఉగ్రవాదుల తో పార్లమెంట్ ముట్టడికి ప్రయత్నించి, దేశాన్ని అస్థిర పాలు చేస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వైఖరి నిరసిస్తూ, గురువారం బాల్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో, జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బి. జె. పీ మండల పార్టీఅధ్యక్షులు అంబటి నవీన్ మాట్లాడుతూ న్యూఢిల్లీలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పేరుతో 'అక్రోచ్' పార్టీ విద్యార్థుల ముసుగులో, ఉగ్రవాదులతో న్యూఢిల్లీకి పిలిపించుకొని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాల్లో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూదిగడం,దేశ విచ్ఛినానికి పాల్పడే ప్రాంతీయ,జాతీయ పార్టీలతో పాటు ఉగ్రవాదు లతో చేతులు కలిపి పార్ల మెంట్ పై దాడికి పూనుకున్న పార్టీలకు కాంగ్రెస్ నేత మద్దతు పలకడం సిగ్గుచేటని విమర్శించారు. దేశాన్ని అస్థిరత్వం చేస్తున్న రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా దేశ ప్రధాని మోడీకి యావత్ ప్రజాని కం మద్దతుగా ఉందని, భారత్ ను ఇంకా అభివృద్ధి పతం లోకితీసుకు వెళ్లేందుకు, మరింత దేశాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ఊరేగింపుగా వెళ్లి శివాజీ చౌక్ వద్ద రోడ్డు పై బైఠాయించి,రాహుల్ గాంధీ డౌన్‌డౌన్, రాహుల్‌గాంధీ 'ఇటలీ'గో బ్యాక్, రాహుల్ గాంధీతో పాటు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రాజీవ్ గాంధీ దిష్టి బొమ్మను దగ్గం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులుఅంబటి నవీన్, లింగాగౌడ్, సాయికిరణ్, నక్కల గణేష్, తోట చిన్నయ్య, సాయికార్తీక్, ఆరెపల్లి నర్సయ్య, కళ్లెం సుధాకర్, బూసం సత్యనారాయణ, కాల రవి, కడ్తల్ రాజేశ్వర్, ఐరా ప్రవీణ్, భూమేష్, నాయకులు సుంకం శ్రీనివాస్, ఆరెపల్లి రవిందర్, తోట నవీన్, నాగరాజు, తోట నాగేష్, తోపారం అశోక్, ఉట్నూర్ రాంకిషన్, కన్న రెడ్డి,దుద్దేల దేవేందర్, జక్కం శ్రీకాంత్, దికొండ రాజు, చెల్మెల రమేష్, సోన్న పోశెట్టి, నానం నరేష్, కాల బాబు, అడ్వాళా గంగాధర్, మద్దుల రమేష్, అగ్గు శ్రీనివాస్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన.. మోదీ దిష్టిబొమ్మ దహనం



**నల్లగొండ ప్రతినిధి జులై 23 (నినాదం):** నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఘటనతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. శ్రీనగర్‌లోని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శిబిర కార్యాలయం నుంచి గడియార స్తంభం కూడలి వరకు కార్యకర్తలు భారీ ర్యాలీగా వెళ్లి, అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఢిల్లీలో రాహుల్ గాంధీపై జరిగిన దాడి ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడితో సమానమని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమీర్, మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం అనుప్‌రెడ్డి, ఆర్టీసీ ప్రాంతీయ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పెబ్బేరులో ఆధ్యాత్మిక శోభ

# ఘనంగా వారాహి నవరాత్రుల ముగింపు

### వారాహి హోమం, కుంకుమార్చన, ఒడి బియ్యం సమర్పణలో భక్తుల విశేష పాల్గొనడం





**పెబ్బేరు, జూలై 23 (నినాదం):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిదేవాలయంలో నిర్వహించిన వారాహి నవరాత్రి ఉత్సవాలు గురువారం వైభవంగాముగిశాయి. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఈ ఉత్సవాలచివరి రోజు ఆలయంలో ప్రత్యేకఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమఅమ్మవారికి విశేష అభిషేకాలు, సర్వాంగ సుందర అలంకరణలు, ప్రత్యేక అర్చనలునిర్వహించగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంతరంఅమ్మవారి అనుగ్రహం కోసం నిర్వహించిన వారాహి హోమం అత్యంత వైభవంగా సాగింది. హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించి ప్రత్యేకప్రార్థనలు చేశారు. హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదంతో పాటు అన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించి అమ్మవారిని ప్రార్థించారు. అలాగేసంప్రదాయబద్ధంగా ఒడి బియ్యం సమర్పణ చేసి కుటుం బాల్లో ఆయురారో గ్యాలు,ఐ శ్వర్యం, సుఖసంతోషాలు నెలకొనాలని వేడుకున్నారు. మహిళల అధిక సంఖ్యలో పాల్గొనడం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీసభ్యులు మాట్లాడుతూ, వారాహి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటుఅత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. ప్రతిరోజూ విశేష పూజలు,అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల విశేష ఆదరణతో విజయవంతంగాసాగాయని పేర్కొన్నారు. చివరి రోజు నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందదాయకమన్నారు. ఆలయని ర్వహణకు సహకరించిన దాతలు, సేవకులు, భక్తులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

### నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి.
### విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ హేయమైన చర్య.
### సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్.



**పాలేరు జూలై 23( నినాదం ):** దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటవాడుతున్న నీట్ పరీక్ష అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ నేలకొండపల్లి మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షలో అక్రమాలకు, పేపర్ లీకేజీలకు పాల్పడిన దోషులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్ అత్యంత హేయమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని ఖండిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అణచివేసే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. విద్యార్థులపై జరిగిన నిర్బంధ అమానుష చర్యలకు గాను ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, పరీక్షల నిర్వహణ తీరులోనూ, విద్యావ్యవస్థలోనూ తక్షణమే సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వారిపై బలప్రయోగానికి దిగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులను చర్చల పేరుతో పిలిచి నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా వారితో చర్చించి న్యాయమైన పరిష్కారం చూపాలని, వారి డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మారిశెట్టి వేంకటేశ్వరరావు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ముల్కనూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన



**భీమదేవరపల్లి, జూలై 23 (నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాహుల్ గాంధీకి సంఘీభావం తెలుపుతూ నినాదాలతో కేంద్రం మారుమోగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల తరఫున రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి అండగా నిలుస్తామని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఎల్ఐసీ, బ్యాంకింగ్, వ్యవసాయ రంగాల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో
## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు అడ్డుకట్ట

### అర్హులైన బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలి
### జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాహుల్



**నలగొండ ప్రతినిధి జూలై 23 (నినాదం ):** హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు అడ్డుకట్టఅర్హులైన బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ రాహుల్ తెలిపారు. గురువారం స్థానిక ఏరియా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, కౌమార దశలో, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ సురక్షితమైనదని, ప్రభావవంతమైనదని, దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా 8వ, 9వ, 10వ తరగతుల్లో చదువుతున్న అర్హత కలిగిన బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా పొందేలా చూడాలని విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఆయన కోరారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌కు రూ. 10,000కు పైగా ఖర్చు అవుతుండగా, ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (గ్రానజం) ద్వారా అందుబాటులో ఉంచిందని తెలిపారు.

శుక్రవారం । తెలంగాణ
24 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## పారమిత వరల్డ్ స్కూల్‌లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

- నమూనా ఎన్నికలతో ఓటు విలువ చాటిన విద్యార్థులు,
- తొలి ఏకాదశి వేడుకల్లో సంప్రదాయ వేషధారణ ఆకర్షణ

**కరీంనగర్, జులై23(నినాదం)**

స్థానిక అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య అవగాహన పెంపొందించేందుకు నమూనా ఎన్నికలు, భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించే తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థి నాయకుల ఎంపిక కోసం నిర్వహించిన ఎన్నికల్లో ప్రధాన బాల నాయకుడు, ప్రధాన బాలికా నాయకురాలు, క్రీడలు, క్రమశిక్షణ, సభా నిర్వహణ, సాంస్కృతిక విభాగాల నాయకులను విద్యార్థులు విద్యుత్ ఓటింగ్, కాగితపు బ్యాలెట్ విధానాల ద్వారా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే పోలింగ్ సిబ్బంది, ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. తొలి ఏకాదశి వేడుకల్లో విద్యార్థులు శ్రీమహావిష్ణువు, శ్రీకృష్ణుడు, లక్ష్మీదేవి, గోదాదేవి తదితర పురాణ పాత్రల వేషధారణలో పాల్గొన్నారు. పల్లకి సేవలో సంప్రదాయ వస్త్రధారణతో బాలబాలికలు ఆకట్టుకుని భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ, నమూనా ఎన్నికలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వం, బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని, తొలి ఏకాదశి వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పట్ల గౌరవాన్ని పెంచుతాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, వియు.యం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, సమన్వయకర్త దీప్తి రాణి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు స్వామి, అలోక్, అంతర్గత క్రీడల కమిటీ సభ్యుడు కె. శ్రీనివాస్, శారీరక విద్యా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**జమ్మికుంట, జూలై 23 (నినాదం)**

జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ను పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులు కాక్రోచ్ పార్టీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ దేశ అత్యున్నతమైన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం,ప్రధాని నివాసం ముందు ధర్నా కార్యక్రమాల పేరుతో విద్యార్థుల ముసుగులో సంఘ విద్రోహులను ప్రోత్సహిస్తూ విధ్వంసాలు సృష్టిస్తుందని ఆరోపించారు. విదేశాల నుండి వచ్చిన సొమ్ముతో కాక్రోచ్ పార్టీ నాయకులు దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టి, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి పరిస్థితులు దేశంలో తీసుకువస్తామని, పోలీసుల పై, ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేస్తూ, వాహనాలు ధ్వంసం చేస్తూ దేశ రాజధాని లో అలజడి సృష్టించే ప్రయత్నం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, కేస స్వరూప, ఇటుకాల స్వరూప, గంగాభవాని, రాకేష్ ఠాకూర్, సతీష్, సురేష్, నగేష్, బల్సుకురి రాజేష్, శ్రీవర్ధి ప్రవీణ్, ఆకుల పోచయ్య, నసీరుద్దీన్, బొనగిరి ప్రణీత్, పనికారి రమేష్, అనిల్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొలకాని అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన

**జమ్మికుంట, జూలై 23 (నినాదం)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నిరసన కార్యక్రమం ఎన్ ఎస్ యు ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేసి, రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలను కేంద్ర ప్రభుత్వం కాల రాస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద తమ భవిష్యత్తుకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై లాఠీ చార్జ్ జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న వివాదాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వం పరీక్షా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి, పారదర్శకతను తీసుకురావాలని కోరారు. ఈ అంశంపై పార్లమెంట్ లో చర్చ జరపాలని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుండగా, వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనని అన్నారు. ప్రజల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల హక్కుల కోసం ఎన్ఎస్‌యుఐ, పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అజ్మత్, చేతన్ రెడ్డి, విక్రమ్, అలీ షరీఫ్ , సాయి చరణ్, సాగర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## అంకగణిత పోటీల్లో ఆల్కాపూర్ టౌన్‌షిప్ విద్యార్థుల ప్రతిభ

**పలువురు విద్యార్థులకు ఉత్తమ బహుమతులు.**

**జవహర్ నగర్, జులై 23 (నినాదం):**

ప్రాంతీయ స్థాయి అంకగణిత ప్రతిభా పోటీల్లో ఆల్కాపూర్ టౌన్‌షిప్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పలు విభాగాల్లో తొలి, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు ప్రోత్సాహక స్థానాలను సొంతం చేసుకుని తమ విద్యాసంస్థకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ ప్రాంతీయ అంకగణిత ప్రతిభా పోటీలు జూలై 12న శంషాబాద్‌లోని కన్వెన్షన్ కేంద్రంలో ఘనంగానిర్వహించారు. ఈ పోటీల్లో తెలంగాణతో పాటు పలు ప్రాంతాల నుంచి సుమారు 3,300 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కఠినమైన పోటీని ఎదుర్కొంటూ ఆల్కాపూర్ టౌన్‌షిప్ కేంద్రానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి పలు విభాగాల్లో తొలి, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు ప్రోత్సాహక స్థానాలను దక్కించుకున్నారు.

విద్యార్థుల ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆల్కాపూర్ టౌన్‌షిప్ కేంద్రంలో ప్రత్యేకంగా విజయోత్సవ సభనిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహ కులు శ్రవణ్, శ్రీనిక మాట్లాడుతూ, విద్యార్థుల విజయం వారి కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని విద్యార్థులకు ఆకాంక్షిం చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ విజయోత్సవంలో పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల విజయంతో ఆల్కాపూర్ టౌన్‌షిప్ కేంద్రంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్టు అప్రజాస్వామికం

**తొర్రూరు, జూలై 23 (నినాదం న్యూస్):**

నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజ్ కి నిరసనగా ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ అగ్ర నేతలు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, ఎంపీ ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చార్యులు విమర్శించారు. కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్టులకు నిరసనగా గురువారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ జేఈఈ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజ్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పరీక్షల నిర్వహణపై విద్యార్థులు, యువతలో విశ్వాసం దెబ్బ తిన్నదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బి. వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, మేకల కుమార్,జక్కుల రామ్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, జలకం శ్రీనివాస్, చెవిటి సుధాకర్, కందాడి అచ్చిరెడ్డి, మహబూబ్ రెడ్డి, రవి నాయక్, గుండాల నర్సయ్య, విక్రమ్ రెడ్డి, సర్పంచ్లు బంగారు రమేష్, ఎర్ర వెంకట రెడ్డి, జాటోత్ రాం లాల్, అభిరాం నాయక్, నరేందర్, విజయ రవి, గంగా నరేష్,నాయకులు



వెన్నం సోమిరెడ్డి, మిత్తింటి హరీష్,దొంగరి శంకర్, రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, బుచ్చి రాజులు, రమేష్ రావు,వి. రాజు, రాంబాబు, అన్వేష్, పరశు రాములు, ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

**రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం**

**కీసర :** రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ నేడు కీసరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ప్రతిపక్షాల గొంతును అణిచివేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూమయ్య యాదవ్, కీసర డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామిడి స్వప్న విజయ్ రెడ్డి, దమ్మాయిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పా రామ్‌రావు, ఉమ్మడి కీసర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.

**మణికొండలో కాంగ్రెస్ ధర్నా**

**రాజేంద్రనగర్ :** విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని, పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నెక్నాంపూర్, మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఈఐపీఎల్ కార్నర్‌స్టోన్ జంక్షన్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పేపర్ లీకేజీల వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే విద్యార్థుల తరపున పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ... ఎన్డీఏ హయాంలో 150కి పైగా పరీక్షా పేపర్లు లీక్ కావడం దారుణమని, దీనివల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు తీవ్ర అనిశ్చితిలో పడిపోయిందన్నారు. కేంద్రం పారదర్శకతలో సంపూర్ణంగా విఫలమైందని విమర్శిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని దేశ వ్యాప్తంగా పటిష్టమైన పరీక్షా భద్రతా వ్యవస్థను ఏర్పా టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, తాజ్ భాయ్, పురుషోత్తం, శరత్, కస్తూరి సతీష్, కస్తూరి శ్రావణ్, అఖిల్, రాజు, కుమార్, షేక్ హాజీ, ఇందిరా, సావిత్రి, సంగం ప్రవీణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య విలువలను
# తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్

**బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ**

**వనపర్తి ప్రతినిధి, జూలై 23 (నినాదం)**

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నదని బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ మాట్లాడుతూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ విధ్వంసక చర్యలకు పాల్పడు తున్నదని, తెలంగాణలో మాత్రం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచందర్ రావును అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి



ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. పోలీసు నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయ పెట్టలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలం బిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకాపు శివారెడ్డి, గోర్ల బాబురావు, చిత్తారి ప్రభాకర్, బాశెట్టి శ్రీనివాస్, కొమ్ము సామెల్, కదిరే మధు, బోయెల్ల రాము, దాసరాజు ప్రవీణ్, గోపీనాథ్ యాదవ్, సూగూరు రాములు, ఎండి.ఖలీల్, జిల్లా కార్యదర్శులు జంగం సురేందర్, కృష్ణ గౌడ్, సరోజ, మోర్చాల జిల్లా అధ్యక్షులు అరవింద్ రెడ్డి, కవిత, గంధం ప్రవీణ్, కొమ్ము శ్రీనివాస్, మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, చెన్నయ్య, రాజశేఖర్ గౌడ్, కంచ రవి, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు



## పీవీ విజ్ఞాన కేంద్రం పనులు తుది దశలో..

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**భీమదేవరపల్లి, జూలై 23 (నినాదం):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు స్వగ్రామంలో నిర్మిస్తున్న ప్రతిష్ఠాత్మక పీవీ విజ్ఞాన కేంద్రం పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విజ్ఞాన కేంద్రంలోని ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, ప్రాంగణంలో నాటిన మొక్కలు, నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యాలు, నిర్వహణ ఏర్పాట్లను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆయా పనుల పురోగతి, నాణ్యతపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీవీ విజ్ఞాన కేంద్రం పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో మిగిలిన పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో కేంద్ర నిర్వహణ కూడా ఆదర్శవంతంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పీవీ నరసింహారావు వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విజ్ఞాన కేంద్రాన్ని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సృజన, కుడా సీపీవో అజిత్ రెడ్డి, డీఈ రఘు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై పోలీసుల
# లాఠీచార్జిని వ్యతిరేకిస్తున్నా..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి జహీర్**

**ములకలపల్లి, జూలై 23 (నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో నెట్ సహా జాతీయస్థాయి పోటీ పరీక్షలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయమైన డిమాండ్ చేసినందుకు విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగుతుంది. ప్రశ్నాపత్రాల లీకేజీలపై కేంద్రం సమాధానం చెప్పాలి అని ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి జహీర్ గట్టిగా మండిపడ్డారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ పై ప్రియాంక గాంధీపై మల్లికార్జున్ కార్ గే పై పోలీసుల లాఠీ చార్జినీ ఖండిస్తూ. ఆనాడు ఇదే కేంద్ర విద్యాశాఖ మంత్రి 1997లో ఒడిశాలో పేపర్ లీక్ జరిగింది. అప్పటికి ధర్మేంద్ర ప్రధాన్( ఏ బి వీ పీ)జాతీయ కార్యదర్శి పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా వేలాది మంది విద్యార్థులతో కలిసి ఆయన సచివాలయం ముందు నిరసన చేపట్టారు. పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఆ లాఠీచార్జ్‌లో ధర్మేంద్ర ప్రధాన్ తీవ్రంగా గాయపడ్డారు. కొన్ని ఎముకలు కూడా విరిగాయి అప్పుడు పేపర్ లీక్‌పై రోడ్డెక్కడం ఆయనకు న్యాయమైన పోరాటం కానీ ఈరోజు దేశంలో పేపర్




లీక్‌లపై విద్యార్థులు, ప్రతిపక్షాలు "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి" అని నిరసన చేస్తే, వారిని పోలీసులు అడ్డుకుంటున్నారు, బలవంతంగా తరలిస్తున్నారు. ఒకప్పుడు పేపర్ లీక్‌పై తానే రోడ్డెక్కి పోలీసుల లాఠీలు తిన్న వ్యక్తి ఈరోజు అదే పేపర్ లీక్‌పై తన రాజీనామా కోరుతున్న వారిని పోలీసులతో అడ్డుకుంటున్న బీజేపీ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా ఉండటం ఎంత పెద్ద వైరుధ్యమో ప్రజలే నిర్ణయించాలి.

**అప్పుడు నిరసన ప్రజాస్వామ్యం.. ఇప్పుడు నేరమా?**

అప్పుడు బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన వ్యక్తి ఇప్పుడు బాధ్యత తమది కాదని ఎలా చెబుతున్నారు? ఇదే ప్రజలు ప్రశ్నిస్తున్న అసలు డబుల్ స్టాండర్డ్ విద్యార్థులకు న్యాయమైన డిమాండ్ నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి జహీర్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు ,గుర్రం జయసుధ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పేటేటి నరసింహా రావు కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాలకుర్తి రత్న భూషణం ప్రభాకర్ రావు , ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పద్మశ్రీ , అశ్వరావుపేట నియోజకవర్గ నాయకులు,కొప్పుల రాంబాబు అశ్వరావుపేట నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ,పాలకుర్తి సుమిత్ ,కారం సుధీర్, సర్పంచి కొర్స చంద్రలేఖ , ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి రవి, శనగపాటి రవి మాజీ ఉపసర్పంచ్ శనగపాటి అంజి ,సురబి రాజేష్ మేకల నారి ములకలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలు నాయకులు సర్పంచులు మాజీ సర్పం చులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భారతి నగర్ డివిజన్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ల పరిశీలన

**- మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**

**రామచంద్రపురం, జూలై 23 (నినాదం)**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం మండల పరిధిలోని భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి నేడు డివిజన్ పరిధిలోని విద్యుత్‌నగర్ మరియు మ్యాక్ సొసైటీ కాలనీలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సహాయ కేంద్రాలను (హెల్ప్‌డెస్క్‌లను) సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బూత్ స్థాయి ప్రతినిధులు (ఏజెంట్లు) ఓటరు గణన (ఎన్యూమరేషన్) పత్రాలను నింపుతున్న తీరును ఆమె పరిశీలించారు. ప్రతి అర్హులైన ఓటరికి తగిన మార్గదర్శకత్వం అందిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పత్రాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మరియు ప్రతినిధులకు సూచించారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. ప్రతి అర్హులైన ఓటరు తప్పనిసరిగా తమ గణన పత్రాన్ని పూర్తి చేసి, సంబంధిత బూత్ స్థాయి అధికారికి (బీఎల్ఓకు) అందజేయాలని కోరారు. తద్వారా తమ ఓటు హక్కును సురక్షితంగా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాక్ సొసైటీ డైరెక్టర్లు నందగోపాల్, దుర్గా రెడ్డి, రామారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

**పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోర్సా రామకృష్ణ**

**ములకలపల్లి, జూలై 23( నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలోని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పర్సా రామకృష్ణ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ తో గత కొన్ని రోజులుగా ఢిల్లీ కేంద్రంలో జరుగుతున్న విద్యార్థి,యువకుల నిరసనలపై లాఠీచార్జి,టియ్యర్ గ్యాస్ ప్రయోగం, అక్రమ దాడులను ఖండిస్తూ నేడు శుక్రవారం జరుగు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బంద్ కు విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్ కు



పిలుపుకు వామపక్ష యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాయి. నేడు జరుగు బంద్ విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కోర్సా రామకృష్ణ పిలుపునివ్వడం జరిగింది.




## దమ్మైగూడ డివిజన్ కార్యవర్గ సమావేశం

**కీసర, జూలై 23, (నినాదం)**

ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్, 4 అధ్యక్షుడు తోట నరేష్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, రాష్ట్రం నాయకుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మునిగంటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, సంపత్ యాదవ్ సుజాత నాయక్, కార్యకర్తలు మహిళలు పాల్గొనడం జరిగింది.

శుక్రవారం । తెలంగాణ
24 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## శ్రీలంక ప్రజాప్రతినిధుల బృందాన్ని ఆకట్టుకున్న ములుకనూరు సహకార సంఘం

**భీమదేవరపల్లి, జూలై 23 (నినాదం):**
భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 రోజుల అధ్యయన పర్యటనలో భాగంగా శ్రీలంకకు చెందిన 32 మంది స్థానిక ప్రజాప్రతినిధుల బృందం గురువారం ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించింది. జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఆలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సహకార సంఘం కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతినిధులకు వివరించారు. అనంతరం వారితో పరస్పర చర్చలు జరిపి, సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. అంతర్జాతీయ ప్రతినిధి బృందం సందర్శనకు ములుకనూరు కోఆపరేటివ్‌ను ఎంపిక చేయడం, సభ్య రైతుల జీవితాల్లో ఈ సంఘం తీసుకొచ్చిన మార్పులకు నిదర్శనమని ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. ములుకనూరు మోడల్‌లోని ఉత్తమ కార్యక్రమాలను తమ ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని శ్రీలంక ప్రతినిధులకు సూచించారు. ఈ పర్యటనతో ములుకనూరు సహకార సంఘం ఖ్యాతి మరోసారి అంతర్జాతీయ స్థాయిలో చాటుకుంది.



## ఆరోగ్య సేవల్లో... ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం..

- అధికారులు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ఆనంద్

**మేడ్చల్ కలెక్టరేట్ , జూలై 23 (నినాదం):**
ఆరోగ్య సేవల్లో ప్రజల సంక్షేమమే ప్రాధాన్యంగా పనిచేయాలని అధికారులు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ హెచ్చరించారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టిబి రహిత సమాజాన నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం క్షయ వ్యాధి మొబైల్ ఎక్సరే యూనిట్ పనితీరును పరిశీలించి సేవలు ప్రజలకు అందుతున్నాయా అనే విషయాన్ని సమీక్షించారు. ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసి ఈ.. ఔషధీ స్టోర్ లో నమోదైన ఔషధ నిల్వలు పంపిణీ వివరాలను ఆన్లైన్లో పరిశీలించడంతోపాటు మ్యానువల్ స్టాక్ రిజిస్టర్ తో ధ్రువీకరించారు. గత కొంతకాలంగా డాక్టర్ విజయచంద్ర విధులకు హాజరు కాకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. వెంటనే జిల్లా కార్యాలయానికి హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై ఎలాంటి ఆలోచన లేకుండా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దవాఖాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. హాస్పిటల్ కు వచ్చే రోగులతో ప్రేమగా మెలగాలని ప్రభుత్వ వైద్యంపై పూర్తి నమ్మకం కలిగి ఉండాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ట్రినిటీ జూనియర్ కళాశాలలో
## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

- విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలం
- ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**కరీంనగర్, జూలై23(నినాదం)**
ట్రినిటీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 2026--28 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం రోజున వైభవంగా నిర్వహిం చారు. విద్యార్థినుల కోసం రాజకీ గార్డెన్‌లో, విద్యార్థుల కోసం శుభం గార్డెన్‌లో వేర్వేరుగా నిర్వ హించిన ఈ కార్యక్రమానికి ట్రినిటీ విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభిం చారు. ప్రత్యేక అతిథులుగా ట్రినిటీ పూర్వ విద్యార్థినులు, జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వేములవాడ ఎంపీ డీఓ బింగి కీర్తన, పెద్దపల్లి ఎంపీడీఓ సాధనేని ప్రియాంక పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, 1984లో కేవలం 70 మంది విద్యార్థులతో ప్రారంభ మైన ట్రినిటీ విద్యాసంస్థలు నేడు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సాధించాయని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 1998లో కరీంనగర్‌లో ట్రినిటీ జూనియర్ కళాశాలను స్థాపించామని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలతో పాటు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలు, రాష్ట్ర స్థాయి ఇంజినీ రింగ్, వైద్య ప్రవేశ పరీక్షల్లో ట్రినిటీ విద్యా ర్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తు న్నారని పేర్కొన్నారు. ఎలాంటి అదనపు దీర్ఘకాలిక శిక్షణ లేకుండానే నాణ్యమైన బోధన, ఒత్తిడి లేని విద్యా వాతావరణంతో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నామని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ట్రినిటీలో చదివిన అనేక మంది విద్యార్థులు సివిల్ సర్వీసులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు విదేశాల్లోనూ ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని వెల్లడించారు. డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ జీవితం మలుపుతిప్పే కీలక దశ అని, ట్రినిటీలో చదివిన పునాదితోనే తాను ఇంజినీరింగ్ పూర్తి చేసి గ్రూప్-1 ద్వారా డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యానని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి లక్ష్యసాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించే విద్యాసంస్థగా ట్రినిటీ నిలుస్తోందని కొనియాడారు. ఎంపీడీఓలు సాధనేని ప్రియాంక, బింగి కీర్తన మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు ట్రినిటీ ఉత్తమ వేదికగా నిలిచిందని, తమ విజయానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆశయాలను నెరవేర్చాలని అతిథులు సూచించారు. ఈ సందర్భంగా గ్రూప్ 1లో ప్రతిభ కనబర్చి ప్రస్తుతం ఉన్నత పదవుల్లో ఉన్న పూర్వ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అలాగే ఇంటర్మీడియట్, వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పురస్కారాలతో అభినందిం చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, విద్యార్థులు సాంప్రదాయ, జానపద నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్యసాధనతో విద్యార్థులు ముందుకు సాగాలి

- సాన్వి నవోత్సవం. 2026 ప్రారంభం
- విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి
- కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జూలై23(నినాదం)**
విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. గురువారం కొత్తపల్లి రోడ్‌లోని రేకుర్తి స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో సాన్వి జూనియర్ కళాశాల, రక్షణ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "సాన్వి నవోత్సవం--2026" సాంస్కృతిక కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో తీర్చిదిద్దుతున్న సాన్వి జూనియర్ కళాశాల, రక్షణ అకాడమీ కృషిని అభినందించారు. లయన్స్ క్లబ్ నాయకుడు మధుసూదన్ రెడ్డి విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరగా, సామాజిక సేవకుడు నాగేశ్వర్ యువత సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. పచ్చునూరి సురేందర్ వ్యక్తిత్వ వికాసం అవసరాన్ని వివరించగా, యోగా గురువు మెహర్ కుశల్ యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పోలీసు సంఘం అధ్యక్షుడు మామిడాల సురేందర్ క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు. కళాశాల చైర్మన్ అరంశెట్టి మునీందర్ మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం పరీక్షల్లో విజేతలుగానే కాకుండా దేశానికి సేవ చేసే బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమని అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు నవోత్సవం వంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శేఖర్, గుంటుపల్లి స్వామి, వంశీధర్ రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు.




## సీసీ కెమెరాకు చిక్కిన.. పండిట్ మాస్టర్ బాలకృష్ణుడి చోరీ చేష్టలు..

- మరో మాస్టర్‌తో రాజీకుదిరించుకొని తప్పించుకున్న వైనం
- బయటికి వెళ్ళాక కాలర్ ఎగరేస్తున్న బాలకృష్ణుడు



**ఇల్లందు, జులై 23( నినాదం ):**
శ్రీకృష్ణుడు చిలిపి దొంగతనాలు వెన్నదొంగ తనాలకు పాల్పడినట్లుగా ఆ పేరు పెట్టుకున్న మాస్టర్ పండిట్ బాలకృష్ణుడు సైతం పట్టణంలోని ఓ కిరాణ దుకాణంలో దొంగతనానికి పాల్పడి సీసీ కెమెరాకి అడ్డంగా దొరికిపోయాడు. 15 రోజుల క్రితం పట్టణంలో సామాన్లు కొనుగోలు చేసేందుకు వచ్చిన పండిట్ మాస్టర్ మార్ట్ లోని ఫ్రిజ్లో ఓపెన్ చేసి కొన్ని వస్తువులను తీసుకొని జేబులో పెట్టుకొని ఏమీ తెలవనట్టుగా మరో రాకు దగ్గరికి వెళ్లి కొన్ని వస్తువులను సేకరించి వాటికి మాత్రమే బిల్లు చెల్లించి అక్కడ నుంచి సాదాసీదాగా ఉడయించాడు. ఈ సన్నివేశాలన్నీ సీసీ కెమెరాలు నిక్షిప్తమయ్యాయి. దుకాణం మూసివేసిన క్రమంలో సదరు మార్ట్ యజమాని సీసీ కెమెరాలను పరిశీలించగా ఆ ఉపాధ్యాయుడు చేసిన చోరీ సంఘటన దృశ్యం వెలుగులోకి వచ్చింది. దీన్ని గుర్తించిన యజమాని సదరు ఉపాధ్యాయుని పిలిచి మందలించినప్పటికి బొకాయించి తప్పించుకునే ప్రయత్నం చేశారు. దీంతో సీసీ కెమెరాలు ఉన్న దృశ్యాలను చూపించగా ఏమి చేయాలో అర్థం కాక మరో ఉపాధ్యాయుడి సహకారం తీసుకొని సదరు దుకాణ యజమానితో రాజీ కుదుర్చుకొని తప్పును ఒప్పుకొని పోలీస్ కేసు నమోదు కాకుండా బతుకు జీవుడా అంటూ బయటికి వెళ్లిపోయాడు.

**కాలర్ ఎగరేస్తున్న చోరీ మాస్టర్...**
చోరి చేసి బయటికి వెళ్లిన పండిట్ చోరీ మాస్టర్ తాను దొంగతనం చేసిన సదరు యజమాని గాని పత్రిక రిపోర్టర్లు కానీ ఏమి చేయలేదని వారు ఏమి రాసుకున్న అక్కడ రాజీ కుదుర్చుకున్న కాబట్టి నాకేం కాదంటూ కాలర్ ఎగరేస్తూ తాను చేసిన చోరీ ని గొప్పగా చెప్పుకోవడం విస్మయానికి గురి చేస్తుంది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు తానే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఈ కాలంలో ఒక విశాలవంతమైన మాటలు సీసీ కెమెరాలు ఉంటాయన్న భయం సైతం లేకుండా చోరీకి పాల్పడి చేసిన తప్పును ఒప్పుకొని బయటికి వచ్చి తనకేం కాలేదంటూ నవ్వుకుంటూ కాలర్ ఎగరేయటం ఉపాధ్యాయ లోకాన్ని తలదించుకునేలా చేసింది అంటూ పలు ఉపాధ్యాయులు ప్రజలు చోరీ మాస్టర్ వ్యవహార శైలి పై అసహనం అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పోలీసులను పిలిపించి అయిన మదర్ మాస్టారికి కొన్ని చురకలు వేసి పంపించి ఉంటే తాను చేసిన తప్పుని గొప్పగా చెప్పుకొని తిరిగి ఉండేవాడు కాదేమో.



## రైతుల్లో ఎల్‌నినోపై అవగాహన పెంపొందించాలి

**పెబ్బేరు జూలై 23 (నినాదం) :**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వర్షాధార పంటల సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు మళ్లాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు సన్నద్ధత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గురువారం పెబ్బేరు మండలంలోని శాఖాపురం (వై) గ్రామం, శ్రీరంగాపూర్ మండలంలోని శ్రీరంగాపూర్ గ్రామ రైతు వేదికల్లో నిర్వహించిన ఎల్‌నినో అవగాహన, సన్నద్ధత కార్యక్రమాలకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమయ్యే వరి, చెరకు వంటి పంటల సాగును తగ్గించి, ఆరుతడి పంటలు, ఆయిల్ పామ్ తోటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుంటే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తాగునీటి నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, అందుబాటులో ఉన్న నీటి వనరుల సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజలకు ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన ముంద స్తు జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయం తో పనిచేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి, వ్యవసాయ శాఖ అధికారులు, ఆయా మండలాల ఎంపీడీఓలు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు), గ్రామ సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై కేంద్రం బాధ్యత వహించాలి

**జగ్గారెడ్డి - నిర్మల ఆధ్వర్యంలో సంగారెడ్డిలో 1000 మందితో మహా పాదయాత్ర**

**సంగారెడ్డి బ్యూరో, జులై 23 (నినాదం):**
నీట్ పేపర్ లీకేజీ ఘటన బాధితులపై చర్యలు తీసుకోవాలంటూ... రాహుల్ గాంధీ చేసిన నిరసనలకు మద్దతుగా సంగారెడ్డిలో మూడో రోజు ఆందోళనలు కొనసాగాయి. ప్రజల పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ఆటవికపు చర్య అంటూ సంగారెడ్డిలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. తమ పార్టీ నేతలను నిర్బంధించి... పార్లమెంటులో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులతో పాటు. రాహుల్ గాంధీకి మద్దతుగా పాదయాత్ర చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా... నల్ల టీ షర్టు ధరించి సుమారు 1000 మంది ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణం లోని క్లాసిక్ గార్డెన్స్ నుండి మొదలుకుని గంజి మైదాన్ వరకు 5 కిలోమీటర్ల మేర ర్యాలీ సాగింది. ప్లకార్డులు ప్రదర్శన, నినాదాలతో కార్యకర్తలు నిరసన ను హోరెత్తించారు.




**విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటాం -మాజీ మంత్రి**

**వనపర్తి ప్రతినిధి :** విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విద్యార్థి యువత విభాగం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ నెల రోజులుగా ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమిస్తున్న విద్యార్థి, యువతపై కేంద్ర ప్రభుత్వం అణిచివేతను, దాష్టీకానికి, దౌర్జన్యంను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. డిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ అణిచివేతను నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్ లో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుండి విద్యార్థి, యువత భారీగా తరలివెళ్లాలని నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, చెన్నారం రమేష్, మహమూద్, బండారు కృష్ణ, చంద్రశేఖర్, డాక్టర్ డ్యానియల్, భాగ్యరాజ్, సయ్యద్ జమీల్, బాబు నాయక్, అస్లాం, ఇమ్రాన్, జిల్లా విద్యార్థి కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, యూసుఫ్, మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, మునికుమార్, క్రాంతి, లక్మన్ గౌడ్, శివప్రసాద్ గౌడ్, శిరీవాటి శంకర్, కుమార్, అలీమ్, తదితరులు ఉన్నారు

**చింతపల్లి :** ఢిల్లీలో విద్యార్థులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా చేపట్టిన నిరసనపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని, వారికి మద్దతుగా వెళ్లిన కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, లోకసభ ప్రతి పక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జటావత్ హరి నాయక్ విమర్శించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం చింతపల్లి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా హరి నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని, ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను బలప్రయోగంతో అణచివేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, నాయకులు కాసారపు శ్రీనివాస్, ఉజ్జిని నరేందర్ రావు, ముద్దం మల్లేష్ గౌడ్, కాయితి జితేందర్ రెడ్డి, సిద్దిక్ బాబా, జటావత్ శ్రీను, సలీం పాషా, గుణమోని కొండల్, గోవింద్ రవి, ఎలిమినేటి నర్సింహా, ఈరటి మల్లేష్, జాఫర్, అబ్బాస్, గునుకుల నరేష్, కోటేష్, రాము, పల్లె వెంకటయ్య, మెండే వెంకటయ్య, గొల్లపల్లి సర్పంచ్ ఆనంతుల శ్రీను, పంబలి వెంకటయ్య, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**లాఠీచార్జీని ఖండిస్తూ హయత్‌నగర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ!**

**ఎల్బీనగర్ :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అమానుషంగా లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ. భారత్ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి ఆధ్వర్యంలో గురువారం హయత్‌నగర్‌లో భారీ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులపై జరిగిన దాడిని, కేంద్రం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న తీరును నాయకులు నిలదీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ ఎల్‌బీ నగర్ నియోజకవర్గ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రశ్నించే విద్యార్థులపై లాఠీలు ఎత్తడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఈ నిరసన ర్యాలీలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, సీపీఐ హయత్‌నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శి మర్రి శోభన్, రాష్ట్ర సమితి సభ్యులు ఐ.వేంకటేష్. ఎ.ఐ.టీ.యు.సి మండల అధ్యక్ష కార్యదర్శులు చెంది రాము, గోల్కొండ నాగరాజు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల అధ్యక్ష కార్యదర్శులు చెంది సుమతి, కుంచాల సౌజన్య బి.ఒ.సి శ్రీ ను సామేలు, మండల అధ్యక్షులు యనమల్ల శ్రీకాంత్. సౌజన్య, అనిత, అదిలక్షీ. క్రిష్ణలీల. పాల్వాయి సురేందర్, జి.చంటి వీరాస్వామి తో పాటు ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొని ఢిల్లీలో పోరాడుతున్న విద్యార్థులకు తమ పూర్తి సంఘీభావం ప్రకటించారు.

**అక్రమాలను అరెస్టులతో దాచలేరు..ఎమ్మెల్యే జారె**

**దమ్మపేట :** పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై న్యాయమైన, శాంతియుత ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అమానుష వైఖరిని నిరసిస్తూ దమ్మపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆందోళనలో అశ్వారావుపేట నియోజక వర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి దమ్మపేటలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నీట్ సహా పలు పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా దేశంలోని కోట్లాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు పూర్తిగా అనిశ్చితిలో పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ అక్రమాలను ప్రశ్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో పాటు దేశవ్యాప్తంగా పలువురు ముఖ్య నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు అక్రమ అరెస్టులతో నిజాలను దాచలేవని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు






శుక్రవారం । తెలంగాణ
24 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## కేజీబీవీ విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

**పెబ్బేరు, జూలై 23 (నినాదం):**
గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని గురువారం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) హాస్టల్‌లో చదువుతున్న 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల 29 మంది బాలికలకు హెచ్ పీవీ వ్యాక్సిన్‌ను వైద్య సిబ్బంది విజయవంతంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్ సుధారాణి, ఆర్‌బీఎస్‌కే వైద్యుడు డాక్టర్ టి. సునీల్ కుమార్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ పాల్గొని, హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యత, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో దీని పాత్రపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి బాలిక తప్పని సరిగా ఈ టీకాను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ లీలమ్మ, హెల్త్ సూపర్వైజర్ పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డేటా ఎంట్రీ ఆపరే టర్ రాజేష్ గౌడ్, ఫార్మసిస్ట్ కుమారి, ఏఎన్ఎంలు మౌనిక, నాగలక్ష్మితో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొని టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సజావుగా కొనసాగింది.

## రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం

**పెబ్బేరు, జూలై 23 (నినాదం):**
వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటేశ్వర్ రెడ్డిని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ గురువారం ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారంతో పాటు వరిధాన్యం కొనుగోలు, మిల్లింగ్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించే దిశగా రైస్ మిల్ అసోసి యేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వం, అధికారులు, రైతులు, మిల్లర్ల మధ్య సమన్వయంతో పనిచేస్తూ అందరికీ మేలు చేకూరేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అసోసియేషన్‌కు మంచి గుర్తింపు తీసుకురా వాలని వెంకటేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడు తూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సహకారంతో జిల్లాలో రైస్ మిల్ రంగం అభివృద్ధికి కృషి చేస్తానని, మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, పబ్బా శేఖర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు, కమలాకర్ రెడ్డి, రంగన్న యాదవ్ తదితరులు పాల్గొని వెంకటేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే మెడికవర్ లక్ష్యం

### ట్రామా, క్రిటికల్ కేర్ కేసుల పై ప్రత్యేక శ్రద్ధ




**జమ్మికుంట, జూలై 23 (నినాదం)**
మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ప్రమాదంలో ఉన్నవారికి అత్యవసర సేవలు అందించడమే మెడికవర్ ఆసుపత్రుల యొక్క లక్ష్యమని న్యూరో సర్జన్ రాజీవ్ రెడ్డి, గ్యాస్ట్రో సర్జికల్ వైద్యులు దిలీప్ రెడ్డి, ఆర్థోపెడిక్ వైద్యులు వేణుగోపాల్ తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడికోవర్ వైద్యులు మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి అత్యవసర చికిత్సలు అందించడంతో పాటు హైదరాబాద్ స్థాయి వైద్యాన్ని కరీంనగర్ మేడికోవర్ లోనే అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడంతోపాటు అప్రమత్తంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రమాదం జరిగిన సమ యంలో గాయపడ్డ బాధితున్ని గాబరా పెట్టకుండా సురక్షితమైన ప్రదేశానికి తీసుకుని వచ్చి గాలి తగిలేలా చర్యలు తీసుకోవడంతో పాటు తక్షణ ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రులకు తీసుకొని రావాలని పేర్కొన్నారు. కరీంనగర్ లోని మేడికోవర్ ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని, ప్రభుత్వానికి సంబంధించిన ఈ హెచ్ ఎస్ కార్డులు, జర్నలిస్ట్ కార్డులు, ఆరోగ్య శ్రీ లపై కూడా వైద్యం అందించడం జరుగుతుందన్నారు.



## విద్యార్థులకు విద్యతో పాటు సమానమైన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ఎల్బీనగర్, జూలై 23,(నినాదం):**
విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమానమైన అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్లోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అకడమిక్ ఇయర్ 2026--2027 కు సంబంధించిన "యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్" అవసరమైన వస్తువుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహేశ్వరం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమానమైన అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. విద్యార్థులకు విద్యా సంవత్సరానికి కావలసిన స్టూడెంట్ కిట్లు మరియు ఇతర మౌలిక అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నార్కోటిక్ డాగ్‌తో సీసీఎస్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 23 (నినాదం):**
జిల్లాలో గంజా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం ఉద యం సీసీఎస్ పోలీసులు నార్కోటిక్ డాగ్ సహాయంతో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని రాంనగర్, కాకతీయ కాలనీ, జంగేడు, ఖాసింపల్లి ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. గతంలో గంజా కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు, గంజా వినియోగదారుల ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గంజా నిందితులు, వినియోగదారులు, వారి కుటుంబ సభ్యులతో పోలీసులు మాట్లాడి గంజా విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచిం చారు. గంజా వినియోగం, అక్రమ రవాణాపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని, ఎవరైనా గంజా సేవించడం లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో పాల్గొన్నట్లు గుర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూల నకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, గంజా విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సీసీఎస్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నార్కోటిక్ డాగ్‌ల సహాయంతో ప్రత్యేక తనిఖీలు, నిరంతర నిఘా, అవగాహన కార్యక్రమాలు చేపడుతూ గంజా నిర్మూలనకు పటిష్టమైన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

# కేజ్‌వీల్స్‌తో ప్రయాణం నిషేధం..

- ట్రాక్టర్ యజమానులకు పోలీసుల హెచ్చరిక
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..
- ఉజ్వల భవిష్యత్తుకు చదువు, క్రీడలే మార్గం



**పెబ్బేరు జూలై 23 (నినాదం) :**
కొత్తగా నిర్మించిన బీటీ రహదారులపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో గురువారం మన రోడ్లను మనమే కాపాడుకుందాం అనే నినాదంతో కేజ్‌వీల్స్ వల్ల రహదారులకు కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, వ్యవసాయ అవసరాల కోసం వినియోగించే కేజ్‌వీల్స్‌ను బీటీ రహదారులపై నడపడం వల్ల రోడ్లు దెబ్బతిని పగుళ్లు ఏర్పడతాయని తెలిపారు. అందరి సౌకర్యార్థం నిర్మించిన రహదారులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్‌పై కేజ్‌వీల్స్‌ను తీసుకెళ్లి, పొలం వద్దనే అమర్చుకుని పనులు పూర్తి చేసిన అనంతరం తొలగించాలని రైతులు, ట్రాక్టర్ యజమానులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ కేజ్‌వీల్స్‌తో రోడ్లపై సంచరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలు, మొబైల్ ఫోన్‌లకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై కూడా అవగాహన కల్పించిన ఎస్ఐ వెంకటేష్ గౌడ్, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి కుటుంబాలు విషాదంలో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి లేదా మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, వార్డు సభ్యులు పులెందర్ రెడ్డి, రవి సాగర్, సతీష్, దేవర్ల బీసుపల్లి, దాది రాముడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావలి బాలస్వామి, దారపోగు వెంకటేష్, ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, తిరుపతి రెడ్డి, వేణు గౌడ్, గడ్డం శేఖర్‌తో పాటు పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేంద్రీకృత నీట్‌ను రద్దు చేయాలి

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ డిమాండ్




**ములకలపల్లి, జూలై 23(నినాదం ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద కార్యదర్శి కొరసా రామకృష్ణ మాట్లాడుతూ జులై 20వ తేదీన కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిర్వహించిన నిరసన ప్రదర్శనపై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీ పోలీసుల దమన కాండను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా గురువారం జగన్నాధపురం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ. కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిర్వహించిన నిరసన ప్రదర్శన పై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీ పోలీసులు విచక్షణ రహితంగా విద్యార్థులపై లాఠీచార్జిని భాష్పావాయు ప్రయోగించడం. శాంతి యుతంగా తమ డిమాండ్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వ జవాబు దారితనాన్ని కోరిన విద్యార్థి సమూహం పై పోలీసులు గుండా ల్లాగా విద్యార్థులపై విరుచుకుపడి దాడి చేశారు. తలలుపగలగొట్టారు శరీరాలను ఉనం చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు తేడా లేకుండా దాడి చేయడాన్ని దుర్మార్గంగా భావిస్తున్నాము . ఒక విద్యార్థిని ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూది కొందరు విద్యార్థులు ఇప్పటికీ కనపడక పోవడం ఆందోళన కలిగిస్తుంది కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యా హక్కును కేంద్ర ప్రభుత్వం కనీస అభిప్రాయం లేకుండా తన ఆధిపత్యం లోకి తీసుకొని దేశవ్యాప్తంగా ఎన్టిఏ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను 2017 సంవత్సరంలో ప్రారంభించింది బలం బలహీన రాష్ట్రాల మధ్య కార్పొరేట్ ప్రభుత్వ విద్యాసంస్థల మధ్య పోటీని నిర్వహించి సామర్థ్యాన్ని నిరూపించుకో మన్నది 2015 నుండి ఇప్పటివరకు ఏడుసార్లు నీటు పేపర్ కుంభకోణాలకు గురైనది లక్షలాది విద్యార్థులపై తీవ్ర ప్రభావానికి గురి చేసింది వందల మంది ఆత్మహత్యలు పురికొల్పింది కేంద్ర కృత నీటి పరీక్ష అవసరం లేదని రాష్ట్ర మాటల్ని కాదని కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. ఈ సంవత్సరం 23 లక్షల మంది విద్యార్థులు చదివి రాసి సేద తీరుతున్న వేళ హఠాత్తుగా నీటు పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది విద్యార్థులను దిగ్భ్రాంతికి గురి చేయడమే కాకుండా ఇబ్బందులు పాలు చేసింది దేశవ్యాప్తంగా 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలు (ప్రభుత్వ హత్యలు) చేసుకున్నారు. ఈ విషయమై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కించిత్తు పచ్చుతాపం లేకుండా వ్యవహరిస్తున్నది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం నుండి కోరుతూ కాక్రోచ్ జత పార్టీ విద్యామంత్రి నరేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ దీక్షకు దిగింది 20 రోజులుగా సామాజిక కార్యకర్త నిరాహారదీక్షకు పూనుకున్నారు. ప్రభుత్వం చర్చల ద్వారా నిరాహార దీక్షను ఉపసంహరించాల్సింది పోయి దుర్మార్గంగా అరెస్ట్ చేసింది 20వ తేదీన నిర్వహించిన నిరసన ర్యాలీపై దుర్మార్గంగా దాడి చేసింది దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము ఇప్పటికైనా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలి కేంద్రీకృత నీటి పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులపై అక్రమంగా పెట్టిన కేసులని ఎత్తివేయాలని అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం విద్యార్థులకు ఉద్యమిస్తున్న కాక్రో జనతా పార్టీ ఉద్యమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగబద్ధంగా వ్యవహ రించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో మండల నాయకులు యర్రగొర్ల రామారావు, నకిరకంటి నాగేశ్వరరావు, పద్దం లక్ష్మణ్ రావు, ఓరుగంటి శ్రీనివాస్, బండారు నాగేంద్రబాబు, రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ మరియు మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిజేప ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సీనియర్ జర్నలిస్టులకు, యువజన సంఘాలు, వివిధ సంఘాల నాయకులకు సన్మానాలు
- జిల్లాలో యూనియన్ బలోపేతానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు




**సంగారెడ్డి బ్యూరో, జూలై 23 (నినాదం):**
తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ( టీజేఏ ) 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శివ బ్యాంకులో అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ, వివిధ సంఘాల నాయకులతో పాటు యువజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులకు సన్మానం వివిధ సంఘాల నాయకులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రభు గౌడ్, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాల్ లు మాట్లాడుతూ తెలంగాణ జనరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ అంటే తప్పు చేసేవాడికి భయం కలుగుతుందన్నారు. జర్నలిజం అంటే ఫోర్త్ ఎస్టేట్ అంటూ ప్రభుత్వ నాయకులు చెబుతారు కానీ వారికి సహాయం చేయడంలో వెనుకంజ వేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్ట్ హ్యాపీగా ఉంటే సమాజం హ్యాపీగా ఉంటుందని ఉద్బోధించారు. టిజేఏ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో టీజేఏ బలోపేతానికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హెల్త్ కార్డు విషయంలో అధికారులతో చర్చిస్తామని హామీని ఇచ్చారు. టీజేయుల సభ్యత్వం కొత్తగా తీసుకున్న వారికి త్వరలో రసీదులు అందజేయడం జరుగుతుందని, నాయకులందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని వాళ్ళు పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా టీజేఏ నాయకులు జిల్లాలో పలు కార్యక్రమాలు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అంబిలిటీ రాజేందర్, అక్తర్ హుస్సేన్, కొంక రాజేశ్వర్, టి జె ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, రాష్ట్ర నాయకులు రియాజ్ అహ్మద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసిడెంట్ ఎం అశోక్ బాబు, ప్రధాన కార్యదర్శి ముజాహిద్, కార్యదర్శి దశరథ్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, మైపాల్ రెడ్డి, రామకృష్ణ, ఇందూరి కృష్ణ, రాజు, రమేష్, దానం మోహన్, హాజర్ పాటిల్, వివిధ సంఘాల నాయకులు మల్లికార్జున్ పాటలు, గోకుల్ కృష్ణ, సింగ్ సాబ్, సుధాకర్, బంగారు కృష్ణ, ప్రేమానందం, వేణుగోపాల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యుడి సంతకం ఫోర్జరీ..కేసు నమోదు

**కామారెడ్డి రూరల్ జూలై 23 ( నినాదం ) :**
కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో చందరి సంతోష్ సంతకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఫోర్జరీ చేశారు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కామారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో లబ్ధి పొందేందుకు నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయి. తాజాగా ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా కామారెడ్డిలో ప్రభుత్వ వైద్యుని సంతకం, అధికారిక సీల్ నకిలీ ఘటన వెలుగులోకి వచ్చింది. సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కొందరు ప్రభుత్వ వైద్యుని సంతకం, సీల్‌ను దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో చందరి సంతోష్ బుధవారం కొన్ని ధృవపత్రా లను పరిశీలించగా వాటిపై ఉన్న సంతకాలు తనవి కావని, తన అనుమతి లేకుండా అధికారిక సీల్‌ను ఉపయో గించినట్లు గమనించారు.

ఈ నకిలీ పత్రాలను కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు వినియోగించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ విషయంపై గురువారం సాయంత్రం ఆయన కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయత దెబ్బతినడంతో పాటు వైద్యుని వృత్తిపరమైన ప్రతిష్ఠకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నకిలీ సంతకాలు చేసిన వారు, సీల్ దుర్వినియోగం చేసిన వారితో పాటు ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ఇతరులను గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరహరి తెలిపారు.



## ప్రజలకు సేవలో వీరారెడ్డి నరేందర్ రెడ్డి మరో ముందడుగు

### "సర్" దరఖాస్తు ఫారాలు బిఎల్‌ఓలకు అందజేత

**కుత్బుల్లాపూర్, జూలై 23 (నినాదం)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల132వ డివిజన్ వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ కాలనీకి చెందిన ప్రజలకు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ప్రజాసేవలో మరో ముందడుగు వేశారు. వెంకటే శ్వర ఎంక్లేవ్ కాలనీ ఓటర్లు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను గురువారం 571, 572 బూత్‌ల బి ఎల్ ఓ లకు అందజేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ ఓటర్లందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఇంటికీ చేరుకుని మార్గనిర్దేశం చేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వా మ్యానికి ఎంతో బలమని ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి వివరించారు.




## ప్రశ్నించే గొంతులను నొక్కేయడం ప్రజాస్వామ్య విరుద్ధం

### మద్దెల సునీల్ బాబు


**ఎల్బీనగర్, జూలై 23,(నినాదం):**
ప్రశ్నించే గొంతులను నొక్కేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అని గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు మద్దెల సునీల్ బాబు మోడీ సర్కార్ తీరుపై మండిపడ్డారు. గురువారం రాహుల్ గాంధీ పట్ల మోదీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ సునీల్ బాబు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పట్ల మోదీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ సంఘీభావంగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ దిల్సుక్నగర్ రాజీవ్ చౌక్ దగ్గర శాంతియుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రి శశికళ మహిళా అధ్యక్షురాలు బబ్బురి ఆనంద్ గౌడ్, చందర్ యాదవ్, తుడి గోవర్ధన్, రవీందర్, బొల్లి సురేష్, సాయి ఎన్ఎస్ యుఐ జనరల్ సెక్రెటరీ, కందికంటి పండరినాథ్ గౌడ్, వై వి కృష్ణారెడ్డి, సన్నాయి శ్రీనివాస్, కుమార్, సురేష్ నాయుడు, సంతోష్, రాజు, అనంత వెంపటి, శ్రీనివాస్ విజయ్ చౌదరి, నవీన్ గౌడ్, కృష్ణ, మహేష్, డింపు, వేణు తదితరులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకం

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత

**గద్వాల ప్రతినిధి జూలై 23 (నినాదం):**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ సంధ్య కిరణ్మయి ఆదేశానుసారం హెచ్‌పీవీ ( హెచ్ పి వి) వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత ముఖ్య అతిథిగా హాజరై అర్హత కలిగిన విద్యార్థినీలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హెచ్‌పీవీ వైరస్ కారణంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ ద్వారా ఆ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణలో ఈ టీకా అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ వ్యాక్సిన్ ను 19-07-2011 నుంచి 19-07-2012 మధ్య జన్మించిన విద్యార్థినీలకు (ఆడపిల్లలకు) ప్రభుత్వం ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తోందని తెలిపారు. అర్హులైన విద్యార్థినీల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైనదని, ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవిష్యత్తులో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం ప్రమీల, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచులను పరామర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి జులై 23 (నినాదం)**
కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు దేశం అల్వాల్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, లను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి ఈ సందర్భంగా, మార్చాల మాజీ సర్పంచ్ దేశం అల్వాల్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు అదేవిధంగా మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య కాలికి గాయమైన విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని పరామర్శించి అండగా ఉంటానని ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, వెల్దండ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, వార్డు సభ్యులు కిషోర్, మాజీ వార్డు సభ్యులు, లింగమయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు